


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 26, జనవరి 2026 | 16 పేజీలు


# గోదావరి జలాల పేరుతో..

# విష జలాలు!







పంప్ హౌస్‌లోకి మురుగు నీరు.. అధికారులు మౌనం!

పుణ్యక్షేత్రంలో అపవిత్ర నీటి ఆట!

భక్తుల ఆరోగ్యంతో చెలగాటం!

సీవరేజ్ ప్లాంట్లు ఎక్కడ? కాగితాలకే పరిమితం!

మిషన్ భగీరథ పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు!

గోదావరిలో మలమూత్ర విసర్జన జలాలు.... ఇది అభివృద్ధేనా?

ట్రీట్మెంట్ ముసుగులో కాలుష్య కప్పిపుచ్చుడు!

గోదావరి పేరుతో గర్భగుడిలో విషజలం!

కరకట్ట స్లూయిడ్‌లు .. వరద రక్షణా? మురుగు ద్వారాలా?

భక్తుల స్నానాల రేవుల్లోనూ అపవిత్ర జలాల కలయిక!

మిషన్ భగీరథా.. మిషనా మరణమా?

అధికారులు ఒప్పుకుంటున్నా చర్యలు శూన్యం!

కలెక్టర్ స్పందించకపోతే ప్రజాగ్రహమే తీర్పు

2వ పేజీలో...

## భద్రాచలంలో తాగునీరు కాదు.. మల మూత్ర జలమే!

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలం.. దక్షిణ అయోధ్య. గౌతమి గోదావరి ఒడ్డున వెలసిన ఈ పుణ్యక్షేత్రం నేడు ఓ మోన ఆరోగ్య విపత్తు అంచున నిలిచింది. భక్తులు అమృతంగా భావించే గోదావరి జలాలే ఇప్పుడు విషజలాలుగా మారుతున్నాయన్న భయానక వాస్తవం వెలుగులోకి వచ్చింది. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిలో దుర్వాసన వస్తోందన్న ఫిర్యాదులతో 'ప్రభాతవార్త' క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టగా, వినడానికే వణుకు పుట్టించే నిజాలు బయటపడ్డాయి.

### నదిలోకే నేరుగా మలజలాలు

భద్రాచలం ఆర్టీసీ డిపో పరిసరాల నుంచి ప్రారంభమయ్యే మలమూత్ర విసర్జన జలాలు, రెవెన్యూ కాలనీ, సినిమా థియేటర్ల ప్రాంతాల డ్రైనేజీల ద్వారా ప్రవహిస్తూ గోదావరి కరకట్ట సమీపంలోని స్లోయిల ద్వారా నేరుగా నదిలో కలుస్తున్నాయి.



2వ పేజీలో...

# సింగరేణి ప్రైవేటీకరణ అవుతుందనేది దుష్ప్రచారం

సింగరేణికి అన్నిరకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధం

పీవీకేలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన

**రుద్రంపూర్, జనవరి 25 ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియా పరిధిలోని 74 ఏళ్ల నాటి పీవీకే 5 అండర్‌గ్రౌండ్ మైన్ ఆవరణలో.. బొగ్గుగని కార్మికులతో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ఆడబిడ్డలు అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్నారు. వారందరికీ అభినందనలు. 136 చరిత్ర గల సింగరేణి.. తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి ఒక ప్రత్యేకమైన సంస్థ. లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తోంది. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ గనిలోకి వచ్చాను. ఇవాళ ఈ శాఖకు మంత్రిగా వస్తానని ఏనాడూ ఊహించలేదు. ఇది నాకు గర్వకారణం. నేను తెలంగాణ పోరుయాత్ర చేపట్టినపుడు కూడా ఈ సింగరేణి ప్రాంతంలో అద్భుతమైన స్పందన లభించింది. మనమంతా మరింత అంకితభావంతో పనిచేద్దాం.. సింగరేణిని ముందుకు తీసుకెళ్దాం. నేను కేంద్ర బొగ్గు,



2వ పేజీలో...

# రైతు చెంతకే భూధార్.. సర్వే వ్యవస్థలో విప్లవం..

క్షేత్రస్థాయిలోకి లైసెన్స్‌డ్ సర్వేయర్లు

పాత పద్ధతులకు స్వస్తి.. ఆధునిక 'రోవర్స్'తో కొలతలు

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రభాత వార్త ప్రతినిధి,ఖమ్మం:**
భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఖిధరణిఖి ద్వారా సృష్టించిన

# మహనీయుల త్యాగాల కీర్తిపతాకం

"గణతంత్ర" భారతదేశం..

నేడు 77రిపబ్లిక్ డే వేడుకలకు యావత్ దేశం ముస్తాబు..

వికసిత భారత్ అభివృద్ధికి మొక్కవోని కార్యకృషి...

వేళ్ళూనుతున్న లంచావినీతి .....

దేశ సంపదంతా సంపన్నుల పిడికిళ్లలో....

స్వతంత్ర దేశంలో నేటికీ తాండవిస్తున్న విస్తుగొలిపే ఆకలి కేకలు...

**కొణిజర్ల, ప్రభాతవార్త**
దేశం పుట్టింది మొదలు స్వదేశంలో, రాజులు రాజ్యాల పాలనలో ప్రజలు సుబిక్షంగా విలసిల్లినా, అ తధనంతర పరిణామాల్లో ఏర్పడ్డ సంస్థానాలకు తోడు ఎన్నో విదేశీ దండయాత్ర పోరాటాలతో



2వ పేజీలో...

# ఉన్నం బ్రహ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఏనుగుల రాకేష్ రెడ్డి

*నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*

ఇటీవల మాతృవియోగానికి గురైన నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్యను ఆదివారం ముజ్జుగూడెం లోని ఇంటికి వెళ్లి



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పరామర్శించారు. ఉన్నం బ్రహ్మయ్య మాతృమూర్తి ఉన్నం అచ్చమ్మ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అనంతరం, నేలకొండపల్లి లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు జరుగుతున్న భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్ర, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, మండల, పట్టణ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృక్షజాల అధ్యయనాలపై రవికి డాక్టరేట్

*తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త*

వృక్షజాలం వాటి సంరక్షణ, అవసరాలు ఆదివాసీల సాంప్రదాయాలు, వైద్య విధానాలతో ఉన్న అనుబంధాన్ని విశ్లేషిస్తూ చేసిన పరిశోధనలకు గాను భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పిహెచ్డి స్నాతకోత్సవ కార్యక్రమంలో మండల పరిధిలోని గొల్లగూడెంకు చెందిన గొల్లమందల రవికు డాక్టరేట్, గోల్డ్‌మోడల్ అందజేశారు. 2026 ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గోగినవారిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. డాక్టర్ అనిల్ సహస్ర బూదే చైర్మన్‌గా డాక్టర్ రూపా వాసుదేవన్ ఛాన్సెలర్ శ్రీభరత్ లాల్ మీనా, కె. నాగజ్యోతి కొరిపల్లి ఆధ్వర్యంలో పరిశోధనలకు గాను అవార్డును అందుకున్నారు. 2020 నుండి 2025 వరకు సాగిన సుదీర్ఘ పరిశీలనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ ప్రాంతాల వృక్ష వైద్య, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు, ఆదివాసీల జీవన విధానంలో వృక్ష సంపద పోషిస్తున్న కీలక పాత్రను రవి సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ పరిశోధన భవిష్యత్తులో జీవ వైవిధ్య సంరక్షణకు, స్థానిక సాంప్రదాయ జ్ఞాన పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని విశ్వవిద్యాలయాలో దోహదపడుతున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ మానవ జీవనానికి కావాల్సిన ఆహారం, ఔషధాలు, గృహోపకరణాలు, అనేక అటవీ ఉత్పత్తులు అడవుల ద్వారా లభిస్తాయని, మానవుడు తన దైనందిన జీవితంలో అడవులపై తీవ్రంగా ఆధారపడతాడని జిల్లాలోని వృక్ష సంపదను అధ్యయనం చేయడం జరిగిందన్నారు. తనకు సహకరించి వైస్ ఛాన్సెలర్ డాక్టర్ కె. నాగజ్యోతి సహకారం అందించిన ఆంజనేయులు, విజయ, ఆసళ్ళ అప్పయ్యకు రవి కృతజ్ఞతలు తెలిపారు.






# తల్లాడలో జాతీయ ఓటర్ల ర్యాలి

*తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త*



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తల్లాడలో ర్యాలి నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నుండి ర్యాలీ బస్టాండ్ నుండి రింగ్ రోడ్డు మీదుగా పాఠశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ టి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధంతో దేశాన్ని శాశించవచ్చుని, ఓటు విలువను విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎంఈఓ దామోదర ప్రసాద్, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, ఎఎస్ఓ మధు, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, బిఎల్ఓలు, అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ దరఖాస్తులు స్వీకరణ

*వైరా పట్టణం జనవరి 25 ప్రభాతవార్త*

వైరా మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు వైరా మున్సిపాలిటీ పరిధిలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆశావాహు ల నుంచి బి ఆర్ఎస్ పార్టీ వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ తెలిపారు అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా శాస్త్రీయబద్ధంగా ఉంటుందని తెలిపారు. పలువురు బి ఆర్ఎస్ నాయకులు పోటీ చేసే వార్డులకు ఆదివారం అప్లికేషన్లువారికీ అందించారు. 20 వార్డులలో బిఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా దరఖాస్తులను అందజేశారు. 20 వార్డుల కు దాదాపు ఆశావాహులు 65 మంది కి పైగాఅప్లికేషన్లు అందించారని తెలుస్తోంది. అయినా ఎవరి ప్రయత్నాలు వారు తల మునకలై ఉన్నారు.





# నేరాలు-దారుణాలు

## రామ్‌నగర్ గ్రామంలో గడ్డి ఇల్లు దగ్ధంనిరుపేద గిరిజన కుటుంబానికి భారీ నష్టం

*అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 25*

బట్టీల గుంపు గ్రామపంచాయతీ పరిధిలోని రామ్‌నగర్ గ్రామం లో శనివారం సాయంత్రం కలివేటి హరిబాబు గడ్డి ఇల్లు అగ్నిప్రమాదానికి



గురైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అకస్మాత్తుగా నిప్పు అంటుకోవడంతో, ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో కుటుంబానికి చెందిన వస్తువులు పూర్తిగా దగ్ధమై, భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. ఆదివారం ఉదయం గ్రామ సర్పంచ్, కార్యదర్శి, మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన నిరుపేద గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం మరియు దయగల దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## టేకులపల్లి లో చేతబడి కలకలం

*టేకులపల్లి జనవరి 25 ప్రభాతవార్త :*

టేకులపల్లి మండలం లచ్చా తండా గ్రామంలో బానోత్ శంకర్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి ఎరుపు నలుపు రంగు గుడ్డ మూటలు వేయడం కలకలం రేపింది చేతబడి చేశారని అనుమానంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు కక్ష కట్టి తమను భయపెట్టేందుకు క్షుద్ర పూజలు చేసిన ఇంట్లో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు

## తాటికల్లు తాగిన చిలకమ్మా.. రుచి ఎలాగుందో చెప్పమ్మా!!

**రామచిలుక తాగిన కల్లు..భలే టేస్ట్ అంటున్న కల్లు ప్రియులు**

*.ఏన్కూరు,జనవరి 25, ప్రభాతవార్త :*

చిలక కొట్టిన జామపండు..భలే తీయగా ఉంటుందని అంటారు. అంతేకాదు.. ఇప్పుడు..చిలుక తాగిన కల్లు కూడా ఇంకా మధురంగా ఉంటుందని చెబుతు న్నారు కల్లు ప్రియులు..సీజనల్ గా దొరుకుతుంది కాబట్టి దానిని తాగేందుకు ఎగబడుతున్నారు.పచ్చని రామ చిలుక తాటి చెట్లపై వాలుతూ కల్లును ఎం జాయ్ చేస్తుంది.రామచిలుక కల్లు తాగుతూ స్థానికులను ఆశ్చర్య పరుస్తుం ది.ఎంచక్కా తాటి చెట్టు పై వాలి వాటి ముక్కుతో గెలను పొడిచి కల్లుతో దా హాన్ని తీర్చుకుంటుంది.ఈ దృశ్యాని ప్రభాతవార్త కెమెరా కంటికి చిక్కింది. మనుషులే కాదు..పక్షులు కూడా కల్లును సేవిస్తున్నాయి.చెట్టు నుంచి వచ్చే తీయటి కల్లు ను లాగించేస్తున్నాయి.ఉదయం పూట..సాయంత్రం పూట చె ట్ల చుట్టు తిరుగుతూ కడుపునిండా కల్లు తాగి ఎంజాయ్ చేస్తున్నాయి.ఈ రామచిలుకలు సందడిని చూడడానికి స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. తాటికల్లు తాగేందుకు మనుషులే కాదు..రామచిలుకలు కూడా ఎగబడుతు న్నాయి.మండల కేంద్ర సమీపంలో ఉన్న తాటి చెట్ల వనంలో రామ చిలుకలు తాకిన తాటి కల్లు తాగినందుకు మద్యం ప్రియులు క్యూ కడుతున్నారు.చిలు క కొట్టిన ఏ పండు అయినా తియ్యగా ఉంటుందని..ఆ పండును తినేందుకు చాలా మంది ఇష్టపడతారు.అలాగనే ఇక్కడ చిలుక తాగిన తాటి కల్లును తా గేందుకు క ల్లు ప్రియులు ఆసక్తి చూపుతున్నారు.రామచిలుక తాటి చెట్టు గెల నుంచి వచ్చే కల్లును టేస్ట్ చేయడంతో ఆకల్లు అమృతం లాగా..మారుతుంద ని..చాలా మధురంగా



ఉంటుందని కల్లు ప్రియులు అంటున్నారు.అలాంటి రా మచిలుకలు ఎంగిలి చేసిన కల్లును తాగితే చాలా మంచిదని..ఆ తాటి కల్లు తాగేందుకు ఇష్టపడుతున్నారు.గీత కార్మికులను సైతం..రామచిలుకలు ఎంగి లి చేసిన తాటికల్లు ఉందా? అని అడిగి మరి తాగుతున్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన పలువురు నేతలు



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం కొత్తగూడెంలోని సింగరేణి క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో భద్రాచలానికి చెందిన కుంజ విజయ్ కుమారి, జి. వెంకటేశ్వర్లు తమ అనుచరులతో కలిసి బిజెపిలో చేరారు. వీరికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో బిజెపి బలోపేతం అవుతోందని, ప్రజా క్షేత్రంలో కష్టపడి పనిచేసే నాయకులకు పార్టీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతం నుండి ముఖ్య నేతలు చేరడంతో జిల్లాలో పార్టీ మరింత పుంజుకోనుంది.

**ప్రజా సమస్యలపై పోరు:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని చేరిన నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుమర్తి సతీష్, భద్రాచలం మండల ప్రెసిడెంట్ ముత్యాల శ్రీనివాస్ నాయుడు, సీనియర్ నాయకులు రామ్మోహన్ రావు , అల్లాడి వెంకటేశ్వరరావు ,దేవరపల్లి వెంకటేశ్వరరావు ,బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కొత్తగా చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు.




# ఘనంగా శ్రీ కుసుమ హరనాథ బాబా తిరు కళ్యాణం మహోత్సవం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన అనుబంధ ఆలయం శ్రీ రంగనాయక గుట్టపై శ్రీ కుసుమ హరనాథ బాబా వారి దేవాలయములో లీలా "కళ్యాణ" మహోత్సవం ఉదయం 10 గంటలకి అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరవ్వగా.. సర్పంచ్ పూనం కృష్ణ,ఉప సర్పంచ్ రత్నం కవిత, కార్య నిర్వహణ అధికారి ఎన్. శేషయ్య, శ్రీకుసుమ హరనాథ్ బాబా ధర్మకర్తల మండలి చైర్మన్ యక్కటి శ్రీనివాస రావు,డైరెక్టర్లు తంబళ్ళ కృష్ణార్జున రావు, పొనుగుపాటి సీత, తంగెళ్ల సుజాత,అర్చకులు శ్రీరంగం నరసింహ చార్యులు, పి.రాజగోపాల చార్యులు ఎస్.కృష్ణమోహన్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించగా సుమారు 1500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఇసుక సొసైటీ అక్రమాలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

**- టీజీ ఎండీసీ అధికారుల మౌనం వెనుక మర్మమేమిటో..?**

**- తుడుం దెబ్బ నేతలు**



**చర్ల ప్రభాతవార్త :** చర్లలో ఆదివారం తుడుం దెబ్బ కార్యాలయంలో ఆదివాసి సీనియర్ నాయకులు వాసం ముసలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడారు. సుబ్బంపేట పంచాయతీ బిఎస్ రామయ్య నగర్ కాలనీ, కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక సొసైటీలో మొదటినుండి అనేక అవినీతి ఆరోపణలు స్పష్టంగా కనబడుతున్నాయని,ఆ అవినీతిపై మెజార్టీ సభ్యత్వం గల సభ్యులు టి జి ఎం డి సి పి వో కు మరియు డి సి ఓ కు,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు చేసినప్పటికీ అవినీతిపరులకే అందలం ఎక్కిస్తున్న సంబంధిత శాఖ అధికారులు,అబరాశి బండల దగ్గర ఒక లక్ష క్యూబిక్ మీటర్లకు మంజూరు చేసిన పాయింటు దగ్గర ఇసుకను డంపు చేయకుండా శ్రీరామ సొసైటీ ప్రక్కన ఇసుకను తోడి డంపు చేసి అక్రమంగా ఆన్లైన్ చేస్తున్నారని శ్రీరామ సొసైటీ ఆ కమిటీ లో ఉన్న కొంతమందిని కొమరం భీమ్ సొసైటీలో చేర్చుకొని రేసింగ్ కాంట్రాక్టర్ చెప్పు చేతల్లో నడుస్తున్నారని జి ఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపించారు. శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా ఇసుక సొసైటీలో అవినీతిపై కమిటీ సభ్యులు ఫిర్యాదు చేస్తే తక్షణమే నిలుపుదల చేస్తానని టీజీఎండిసి పిఓ చెప్పిన మాటలు మర్చిపోయి అక్రమంగా ఆన్లైన్ పెడుతూ అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసుల పక్షాన ఆదివాసి సంఘాలు నిరంతరం పోరాటం చేస్తుంటే ఆదివాసి సంఘాలు ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోని టీజీ ఎండిసి పిఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆదివాసులకు అన్యాయం చేసే విధంగా ఉన్నారని, ఈ విషయంపై హైదరాబాద్ టీజీఎండిసి ఎండి లకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో చర్ల జీ ఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, కలం శ్రీనివాస్, మడప అనిల్, శరేం అరవింద్, మడివి సునీల్, మడివి ఉంగ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ ర్యాలీ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** జాతీయ 16వ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆదివారం ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సిబ్బందితో ఓటర్ ప్రతిజ్ఞను చేయించారు అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం నుండి లక్ష్మీనగరం వరకు ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బిఎల్ఓలు సూపర్వైజర్లు మండలరెవెన్యూకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా ఓటర్ల అవగాహన ర్యాలీ



**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** భారత దేశములో ప్రతి సంవత్సరం జనవరి 25న భారత ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం కేంద్రం భద్రాచలం యందు తహశీల్దార్, దనియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కుపై, ప్రజా స్వామ్య వ్యవస్థపై ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే విదంగా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, విద్యార్థులు మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నాయిబ్ తహశీల్దార్ వినయ శీలా, గిర్దావర్లు కీర్తి, ప్రసాద్,సబ్ కలెక్టర్ వారి కార్యాలయ సిబ్బంది బాల కృష్ణ, రామ్ మోహన్,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పాలు పండ్లు అందజేత



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుమ్ముగూడెం పి హెచ్ సి లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లంక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల మనిషిగా మంచి హృదయం ఉన్న నాయకుడిగా పేరుపొందిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కెల్లాశేఖర్ గడ్డం బాలాజీ లంకశివ పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- నారాయణ రావు పేట సర్పంచ్ ఆధ్వర్యంలో..**

భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు పుట్టినరోజు సందర్భంగా నారాయణరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఆదినారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో ఉన్న మారుమూల గ్రామమైన సిరిగుండంలో ఉన్న ప్రజలకు దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని భద్రాచలం ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆ గ్రామ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

# గణతంత్ర వేడుకల దృశ్య గిరిధర్బార్ రద్దు

**- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్..**



**భద్రాచలం ప్రభాతవార్త :** సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఐ టి డి ఏ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు ఉన్నందున ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ రద్దు చేయడం జరిగిందని, గిరిజనులు ఇట్టి విషయాన్ని గమనించి అర్జీలు సమర్పించడానికి భద్రాచలం లోని ఐటీడీఏ కార్యాలయంకు రావొద్దని ఆయన తెలిపారు.

# ఘనంగా కాసాని ఐలయ్య ప్రథమ వర్ధంతి



**దుమ్ముగూడెం. ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ నాయకుడు కాసాని ఐలయ్య ప్రథమ వర్ధంతిని దుమ్ముగూడెం మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని తూరుబాక గ్రామం వద్ద ఆ పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కాసాని ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు మర్మం చంద్రయ్య మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకుడు ఐలయ్య అని కొనియాడారు రైతులు పేద ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఐలయ్యదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బొల్లి సత్యనారాయణ బిల్లా సత్యనారాయణ దివాకర్ రావు సాయిబాబు వెంకన్న ఈశ్వర్ రెడ్డి దివాకర్ పలువురు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సమాజ వికాసానికి విలువైన వనరు విద్య

**- సోషలిస్టు సమాజం ద్వారానే విద్య సామాజికీకరణ**

**- పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు**

**ఖమ్మం టౌన్, జనవరి 23(ప్రభాతవార్త):**

దేశంలో కుల,మత, ఆర్థిక తారతమ్య భేదాలు లేకుండా మానవ సమాజ వికాసానికి విలువైన వనరుగా విద్య ఉపయోగపడాలని, అలాంటి విద్య సోషలిస్టు సమాజం ద్వారా మాత్రమే సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు మూడవరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన విద్య గోష్టి లో "విద్యారంగం సంక్షోభం"అనే అంశాన్ని ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులువిద్యార్థుల కర్తవ్యాలు" అనే అంశాన్ని సామాజిక వేత్త డి.పాపారావు లు బోధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ద్వారా ప్రశ్నించే తత్వాన్ని, మానవీయ నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల విజ్ఞానం సమాజ అవసరాలు నెరవేర్చేదిగా ఉండాలని కోరారు. విద్య రంగంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా సమాజంలో సామాజిక ,ఆర్థిక, అసమానతలు రోజురోజుకు




పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దృక్పథం కలిగి ఉండాలని విద్యార్థి, యువతకు పిలుపునిచ్చారు. పాపారావు మాట్లాడుతూ సామ్రాజ్యవాద వ్యతిరేకతను కలిగి ఉండటమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా కు తాకట్టు పెట్టిందని తీవ్రంగా ఆక్షేపించారు. దేరంగా సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. అనంతరం పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. "ప్రణాళిక నిబంధనవళి" రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, ఎం.నరేందర్, ఎస్. రాకేష్, సహాయ కార్యదర్శులు ఎం.సాయి, కర్క గణేష్, జి.సురేష్, వి.వెంకటేష్, రాష్ట్ర నాయకులు బి.అజయ్, అలవాల నరేష్, ట.లక్ష్మణ్, ఎల్. అనిల్, అంగిడి కుమార్, మునిగేల శివప్రసాద్, అఖార్, వి. కావ్య, దీక్షిత, గుమ్మడి చైతన్య,పి.అనూష, సీతారాం, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**- వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి శ్యామల**

**- వైసిపి కార్యకర్తలను పరామర్శించిన శ్యామల**

**ఖమ్మం జనవరి 25, ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు అన్ని విధాలుగా వైసిపి పార్టీ అండ దండగా ఉంటుందని ఆ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధికార ప్రతినిధి సినీనటి ఆరె శ్యామల భరోసా ఇచ్చారు. వైసిపి కార్యకర్తలపై ఖమ్మంలో అక్రమ కేసులు బనాయించి అనేక ఇబ్బందులకు గురిచేసిన పార్టీ కార్యకర్తలను శ్యామల ఆదివారం వైయస్సార్ కాలనీలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. వైయస్సార్ కాలనీకి చెందిన ఎనిమిది మంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి పార్టీ మనుగడను దెబ్బతీయాలనుకోవడం వారి అవివేకం అన్నారు. వైఎస్ఆర్ ఆశీస్సులు, జగన్ మోహన్ రెడ్డి కి ఉన్న ప్రజాబలం ఉన్నంతకాలం ఏ శక్తులు అడ్డుకోలేవని అన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో వైయస్సార్ కాలనీ ఏర్పాటు అయిందని అటువంటి కాలనీలు రెండు ఉమ్మడి రాష్ట్రాల్లో లక్షలాది



మందికి కూడు గూడు నీడ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కి ప్రజా ఆశీస్సులు ఉన్నంతవరకు ఎన్ని కుట్రలు చేసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని రానున్న కాలంలో జగనన్న ప్రభుత్వం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందరికీ మంచి జరుగుతుందని, ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని కంటికి రెప్పలా ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. శ్యామలను చూసేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పగిళ్ల నరేష్, శీలం భార్గవరెడ్డి, ఆలస్యం సుధాకర్, శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, నాగరాజు రెడ్డి, రవి, మురళి, శివారెడ్డి, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ ఆధ్వర్యం లోనే ఖమ్మం అభివృద్ధి చేతనైతే హామీలు అమలు పర్చండి..

**- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై కాంగ్రెస్ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలను ఖమ్మం నగర బీఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ లు తీవ్రంగా ఖండించారు.ఆదివారం బీఆర్ ఎస్ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ నెల 23వ తేదీన ఖమ్మం నగరంలోని 17వ, 34వ డివిజన్లలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశాల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గపార్టీలు ఫిరాయించిన కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ విధానాలపై మాట్లాడిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన పత్రికా సమావేశంలో మా నాయకుడిపై ఇష్టానుసారంగా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.పార్టీలు మారిన కార్పొరేటర్లు నిజంగా ప్రజల కోసం పార్టీ మారి ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ప్రజలకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి పేదవారికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలన్నారు.మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం,వృద్ధాప్య పింఛన్ రూ.2000 నుంచి రూ.4000, వికలాంగులకు.4000 రూ నుంచి .6000కి ఇప్పించండి అన్నారు.చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు,కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం,రూ.500కే గ్యాస్ సిలిండర్ 2 సంవత్సరాలలో ప్రజలకు బాకీ పడ్డవన్ని ఇప్పించాలన్నారు.ఇలాంటి హామీలను ప్రజలకు అందిస్తే, మీరు పార్టీ మారిన విషయాన్ని మేము ఒప్పుకుంటామని స్పష్టం చేశారు. కానీ ఇవేమీ అమలు చేయకుండా కేవలం స్వలాభం, అధికారం కోసం పార్టీలు మారిన వారు ప్రజలకు న్యాయం చేస్తారని ఎలా చెప్పగలరని ప్రశ్నించారు.అలాగే, పువ్వాడ అజయ్ కుమార్ పార్టీలు మారలేదా?" అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రస్తుతం మంత్రి పదవిలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు 2014లో టీడీపీ నుంచి, 2018లో టీఆర్ఎస్ నుంచి, 2023లో కాంగ్రెస్ నుంచి పోటీ చేశారని గుర్తు చేశారు. రాబోయే 2028లో ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో ముందుగా తెలుసుకుని




మాట్లాడాలని హితవు పలికారు. పార్టీ మార్పుల గురించి కాంగ్రెస్ మాట్లాడితే అది దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. మా నాయకుడు పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ మారింది ప్రజా సంక్షేమం కోసమే తప్ప అవకాశాల కోసం కాదని స్పష్టం చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఎన్నో సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి భ్రష్టుపట్టించిందని, ఆ మురికిని పారదోలడానికే కేసీఆర్ నాయకత్వంలో సాగుతున్న సంక్షేమ పాలనలో భాగంగా ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు.ఖమ్మం నగరంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి, వేల ఇళ్ల నిర్మాణం, అనేక పార్కుల ఏర్పాటు, గొల్లపాడు ఛానల్ లాంటి మురికి కాలువ ప్రక్షాళన, ప్రతి ఇంటికి తాగునీటి నల్ల, పేదలకు పట్టాలు, కొత్త బస్టాండ్, కొత్త కార్పొరేషన్ కార్యాలయాల నిర్మాణం వంటి అద్భుతమైన అభివృద్ధి చేసి ఖమ్మం నగరాన్ని ప్రగతి పథంలో నడిపించిన నాయకుడిపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలోకార్పొరేటర్ బుర్రి వెంకట్,బీసీ సెల్ ఖమ్మం నగర అధ్యక్షులు సుగుణ రావు,నగర ప్రచార కార్యదర్శి షకీన,బీఆర్టీయూ నాయకులు పాషా, నగర పార్టీ కార్యవర్గ సభ్యులు ఆరెంపుల వీరభద్రం, బీసీ సెల్ ఒకటో పట్టణ కన్వీనర్ నెమలి కిషోర్,కందాల వీరేందర్, షేక్ ఉస్మాన్,ఆటో యూనియన్ నాయకులు సత్తార్ మియా,దడవాయి సంఘ నాయకులు మోటే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**- జూలూరుపాడు తహసీల్దార్ శ్రీనివాస్**

**జూలూరుపాడు ప్రభాతవార్త జనవరి 25:** 18 సంవత్సరాలు నిండిన




యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటరు తప్పక వినియోగించుకోవాలని జూలూరుపాడు తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులతో పాటు విద్యార్థులు, యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఓటరుగా నమోదు, ఓటు విలువ గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలన్న లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం కూడా 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కొరకు ప్రోత్సహిస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. తమకు నచ్చిన వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకునే స్వేచ్ఛ ఓటు హక్కు కల్పిస్తుందని తెలిపారు. గ్రామాల్లోని బీఎల్‌వోల ద్వారా లేదా ఆన్‌లైన్‌లో ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, జిపిఓలు అనసూర్య, పూర్ణ, రమేష్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగార్జున, ధరణి ఆపరేటర్ శ్రీకాంత్, టైపిస్ట్ నవీన్, సిబ్బంది బహరాలి, రియాజ్, సిద్ధా, చారి, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## జిల్లాలో ఇద్దరు డిఎస్పీలకు బదిలీలు

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 25 ప్రభాతవార్త:**


కొత్తగూడెం డిఎస్పీ ఎల్. ఆదినారాయణ


ఇల్లందు డిఎస్పీ సాదుల సారంగపాణి

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇద్దరు డిఎస్పీలను బదిలీ చేస్తూ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్తగూడెం డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ రెహమాన్, ఇల్లందు డిఎస్పీగా పనిచేస్తున్న చంద్రభాను లను బదిలీ చేస్తూ హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సూచించారు. వారి స్థానంలో కొత్తగూడెం డిఎస్పీగా ఎల్. ఆదినారాయణ, ఇల్లందు డిఎస్పీగా సాదుల సారంగపాణిలను నియమించారు. ఆదినారాయణ గతంలో కొత్తగూడెం త్రీటౌన్ సిఐగా పనిచేయగా, సారంగపాణి ఇల్లందు సిఐగా సేవలందించారు. గతంలో అధికారులుగా పని చేసిన డివిజన్లోకే ఇప్పుడు డీఎస్పీలుగా పదోన్నతి వస్తూ ఉండడంతో ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులపై వీరికి పూర్తి అవగాహన ఉంటుందని ఆ శాఖ భావిస్తోంది.

## త్రీటౌన్ సీఐగా ఇంద్రసేనారెడ్డి

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 25 ప్రభాతవార్త:**



కొత్తగూడెం త్రీటౌన్ ఇన్స్పెక్టర్ గా ఇంద్రసేనారెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన సీఐ శివ ప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇంద్రసేనా రెడ్డి ని నియమించారు. ఈ సందర్భంగా సీఐ కి ఎస్సైలు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

# గుర్తింపు సంఘంగా ఎదగాల్సిన అవసరం ఉంది

**- బి.ఎం.ఎస్ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి**

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**కొత్తగూడెం, జనవరి 25 ప్రభాతవార్త:**

భారతదేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా, దేశభక్తి భావజాలంతో పనిచేస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) సింగరేణిలో మరింత బలపడుతూ గుర్తింపు సంఘంగా ఎదగాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని బి.ఎం.ఎస్ కార్యాలయంలో, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కేంద్ర మంత్రివర్యులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగరేణి పరిరక్షణకు బి.ఎం.ఎస్ కార్మిక సంఘం మరింత బలం పెంచుకొని గుర్తింపు సంఘంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. అందుకు బి.ఎం.ఎస్ కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి, నిబద్ధతతో సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో బి.ఎం.ఎస్ బలంగా ఉన్నచోట ఆ సంస్థలు క్రమబద్ధంగా, ఆరోగ్యకరంగా పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతున్న అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, గత 12 సంవత్సరాలుగా సింగరేణి రాష్ట్ర ప్రభుత్వాలకు “బంగారు బాతు”గా మారిందని, కార్మికులు చెమటోడ్చి సంపాదించిన లాభాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితులపై బి.ఎం.ఎస్ తగిన పోరాటం చేస్తూ, సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ విషయంలో కోల్ మినిస్ట్రీగా సింగరేణి రక్షణకు అవసరమైన సహాయ, సహకారాలు పూర్తిగా అందిస్తానని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ఏబికేఎంఎస్ నాయకులు పి. మాధవ నాయక్, పులి రాజారెడ్డి, యం.రమాకాంత్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పని శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రామ్ సింగ్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు, కార్యదర్శి లీలా కృష్ణ, మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు బి. కిషన్, జేష్ట కార్యకర్తలు లట్టి జగన్మోహన్, చింతల సూర్యనారాయణ, టీవీ సూరి, చంద్రారెడ్డి, ప్రకాష్, ఉమాకర్, గురుమూర్తి, సంఘం చందర్, సింగరేణి కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల, డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ నాయకుల బైక్ ర్యాలీ...

**రుద్రంపూర్, జనవరి 25 ప్రభాతవార్త:**

కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పర్యటన సందర్భంగా బిఎంఎస్ నాయకులు ఆదివారం ఉదయం బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం నుంచి ఏరియాలోని పద్మావతి ఖని (పీ.వీ.కే) వరకు యూనియన్ జెండాలతో ప్రదర్శన చేసారు. యూనియన్ కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా బొగ్గు గని వద్దకు చేరుకున్నారు.”



# కొత్త గనులు సింగరేణికి ఇవ్వాలి...

**- 47 వేల కోట్ల బకాయిలను ఇప్పించండి**

**- కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి**




**రుద్రంపూర్, జనవరి 25 ప్రభాతవార్త:**

సింగరేణి కి కొత్త గనులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి కి రావాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆదివారం కొత్తగూడెం పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి కి గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సింగరేణి గుర్తింపు సంఘం, ప్రతినిధులు, అధికారులతో ఇంటరాక్షన్ కార్యక్రమం ఏర్పాటు సందర్భంగా ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ పలు సమస్యలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యంగా సింగరేణిలో కొత్త మైన్స్ రాకపోవడం వల్ల సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, అదేవిధంగా 47 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరగా ఇప్పించి సంస్థ మనుగడను కాపాడాలని కోరారు. మరియు కార్మికులు ఇన్కమ్ టాక్స్ సమస్యను ఎదుర్కొంటున్నారని, పర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిందని దానిని తగ్గించాలని కోరారు.సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి లేకపోవడం వల్ల దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉపయోగపడేలా ఒక చట్టం సర్క్యులర్ కూడా అమలు కావడం లేదని అన్నారు. అదేవిధంగా సింగరేణిని కాపాడుకోవాలంటే కొత్త బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని,చీకటి సూర్యుల సమస్యలు తరితగతిన పరిష్కరించమని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో,కేంద్ర మంత్రి కి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మిర్యాల రంగయ్య, కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, వంగ వెంకట్, రాంగోపాల్, రంగు శ్రీను, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమీక్షలో కార్మిక సమస్యలపై ప్రసంగించిన జనక్ ప్రసాద్

**రుద్రంపూర్, జనవరి 25 ప్రభాతవార్త:**

కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి వర్యులు జి. కిషన్ రెడ్డి సింగరేణి యూనియన్ ప్రతినిధులతో నిర్వహించిన పరస్పర సమీక్ష సమావేశం ఆదివారం కొత్తగూడెం ఇల్లందు క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, కార్మికుల సమస్యలు, భవిష్యత్ సవాళ్లపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఐఎన్టీయూసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొని, సింగరేణి సంస్థ ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉందని, రాజకీయ జోక్యాల కారణంగా సంస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థను పటిష్టం చేయాలంటే కార్మికుల హక్కులు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి పరిపాలన వ్యవహారాలు సక్రమంగా నడవాలంటే పూర్తి స్థాయి సీఎండీని నియమించి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. సింగరేణి కార్మికుల సమస్యలకు సంబంధించి వినతి పత్రాన్ని



కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రికి అందజేశారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ ఎండీ శ్రీ కృష్ణ భాస్కర్, స్థానిక ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, సంస్థ డైరెక్టర్ గౌతమ్ పోట్రు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐఎంటీయూసి తరపున సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి సమ్మయ్య, త్యాగరాజన్, శంకర్ రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, ఆల్బర్ట్, రజాక్, పీతాంబరం, కోటేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ, బిఎంఎస్, సీఐటీయూ తదితర కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సింగరేణి భవిష్యత్తుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.




# భక్తుల సందడితో పుష్పించిన పెద్దమ్మగుడి

**- తల్లి చల్లంగా చూడు....**

**పాల్వంచ టౌన్, జనవరి 25(ప్రభాతవార్త):**





పాల్వంచ ప్రాంతంలోని ప్రసిద్ధ శ్రీ కనకదుర్గ (పెద్దమ్మ) ఆలయంలో ఆదివారం జనవరి 25.2026 సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి,ఆలయ ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. ఉదయం ప్రారంభం నుంచే పరిసర గ్రామాలతోపాటు జిల్లా నలుమూలల,ఇతర జిల్లాల నుండి కూడా భక్తుల బృందాలు వచ్చి చేరారు.భక్తులు తమను చల్లగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా, దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అన్నప్రాశన,వాహనపూజ, తలనీలాలు వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు.అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు మొదలైన మొక్కులు చెల్లించి, దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాన్ని స్వీకరించారు.

# కొత్త భూగర్భ గనుల ఏర్పాటుపై కేంద్రమంత్రికి కూనంనేని విజ్ఞప్తి

**- సింగరేణి కార్మికులకు రూ. 30 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి**

**- కార్మికులకు రూ. 10 వేల కనీస పెన్షన్ ఇప్పించాలి...**

**- సింగరేణి క్వార్టర్లను మాజీ కార్మికులకే కేటాయించాలి**

**కొత్తగూడెం, జనవరి 25 ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా, ఇల్లందు గెస్ట్ హౌస్‌లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలతో కూడిన మెమోరాండంను మంత్రికి అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడిన కూనంనేని, సింగరేణి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు పెనగడప, పూనుకుడుచెలక, రాంపూర్, గుండాలలో తక్షణమే కొత్త భూగర్భ బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు రూ. 30 లక్షల వడ్డీ లేని గృహ రుణాలను అందించాలని, అలాగే పదవీ విరమణ చేసిన వారికి కనీస పెన్షన్ రూ. 10 వేలకు తగ్గకుండా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పాత సింగరేణి క్వార్టర్లను కూల్చివేయకుండా, ప్రస్తుతం నివసిస్తున్న మాజీ కార్మికులకే వాటిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికుల కార్పొరేట్ మెడికల్ బోర్డును ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విరామంగా కొనసాగించాలని కోరారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపిస్తూనే, కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని కూనంనేని స్పష్టం చేశారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించాలని మంత్రికి విన్నవించినట్లు ఆయన పేర్కొన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు నెరేళ్ల రమేష్, పి.సత్యనారాయణ చారి ఉన్నారు.



# ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు దీక్ష

**– మూడేళ్ల ప్రేమాయనానికి పెళ్లితో ముగింపు కోరుతున్న వైనం**

మధిర జనవరి 25 ప్రభాతవార్త :

ప్రేమిస్తున్నానని చెప్పి పెళ్లికి నిరాకరిస్తున్న ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి ధర్నా చేపట్టిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి యువతి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయపట్నం గ్రామానికి చెందిన యువతి పార్షపు అనూష (24) హైదరాబాదులో ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. అలాగే ఓ ప్రైవేట్ బ్యాంకులో పార్ట్ టైం ఉద్యోగినిగా కొనసాగుతున్నట్లు తెలిసింది. ఈమె కు హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ ఉన్న మాటూరు గ్రామానికి చెందిన మేడిశెట్టి నరసింహారావు (30) అనే వ్యక్తితో స్నేహం చేసింది. ఈ స్నేహం ప్రేమగా మారి మూడేళ్లుగా ఇరువురి మధ్య సానిహిత్యం కొనసాగుతోంది. ఇటీవల యువతి తనను వివాహం చేసుకోవాలని కోరడంతో కాలయాపన చేస్తూ వస్తున్న నరసింహారావు ఇటీవల తన కుటుంబ సభ్యులు "బాధితురాలు సామాజిక వర్గం" సాకుగా చూపుతూ వివాహాన్ని చేసుకోవడానికి నిరాకరించినట్లు బాధితురాలు తెలిపింది. ఈ విషయమై కొద్ది రోజుల క్రితం మధిర పట్టణ పోలీసులకు తనకు జరిగిన అన్యాయాన్ని పేర్కొంటూ తనకు పెళ్లి చేసి న్యాయం చేయాలని వేడుకుంది. అయితే చట్ట పరిధిలో మాత్రమే న్యాయం చేస్తామని పేర్కొన్న పోలీసులు, నరసింహారావు కుటుంబ సభ్యులను పిలిపించి ఇరు కుటుంబాలు సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని బాధితురాలు చేసిన విన్నపం మేరకు సీఐ దోమల రమేష్ సూచించినట్లు తెలిసింది. కాగా నరసింహారావు కుటుంబ సభ్యులు



సమస్యను పరిష్కరించుకునేందుకు ముందుకు రాకపోవడంతో ఆదివారం బాధితురాలు కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళా మండలి సభ్యులతో కలిసి మాటూరు బీసీ కాలనీలోని నరసింహారావు ఇంటి ఎదుట బైఠాయించి తనకు న్యాయం చేయాలని కోరుతూ కూర్చున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పట్టణ ఎస్సై కిషోర్ ఇరు కుటుంబాలకు సంబంధించిన పెద్ద మనుషులతో సమస్యను పరిష్కరించుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. తనకు నరసింహారావుతో వివాహం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని బాధితురాలు భీష్మించుకొని కూర్చోవడంతో దీక్ష ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. దీంతో ఎస్ఐలతో పాటు మహిళా కానిస్టేబుళ్ళు పలువురు కానిస్టేబుళ్ళు ఎటువంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై టౌన్ సిఐ దోమల రమేష్ ను వివరణ కోరగా రెండు కుటుంబాల మధ్య సమన్వయంతో చర్చించుకునేందుకు అవకాశం కల్పించినామని, ఇది సాధ్యం కాని సందర్భంలో బాధితురాలు పిటిషన్ ఇస్తే చట్ట పరిధిలో కేసు నమోదు చేసి న్యాయం చేస్తామని తెలిపారు.




# ముదిగొండలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**- దేశ భవిష్యత్తు ఓటరు చేతిలోనే ఉంది : తహసీల్దార్ సునీతా ఎలిజబెత్**

ప్రభాతవార్త ముదిగొండ జనవరి 25:




ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన అంబేద్కర్ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటిచెప్పే నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ప్రధాన చడక్ వద్ద అందరూ కలిసి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు ఓటరు చేతిలోనే ఉందని, కుల, మత, వర్గ విభేదాలకు అతీతంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ, మండల రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 30 వసంతాల నాటి విద్యార్థుల అపూర్వ కలయిక..

**- ఘనంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు**

**మధిర జనవరి 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ పాఠశాలలో 1992 నుండి 97 వరకు విద్యను అభ్యసించిన విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత అపూర్వ ఆత్మీయ కలయికతో తెలుసుకున్నారు. సిరిపురం హైస్కూల్లో ఏర్పాటు చేసుకున్న ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం మురళీమోహన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ప్రిన్సిపాల్ విద్యావేత్త కర్నాటి రామ్మోహన్ రావు చీఫ్ గెస్ట్ గా హాజరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు క్రమశిక్షణతో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని మీ పిల్లల్ని మీ కుటుంబాలను చక్కబెట్టుకున్నారని సొసైటీలో ఓ మంచి స్థానాన్ని గుర్తింపును పొందారని ఇంకా మీ పిల్లల్లో మీరు ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు.



అనంతరం విద్యార్థులు వారి జ్ఞాపకాలను మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు లాజర్, రాష్ట్ర ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి, ఉపాధ్యాయురాలు వాణి, శ్రీనివాసరావు, సర్వేశ్వరరావు, సాంబశివరావు, నంబూరు జనార్దన్ రావు, దేవి శ్రీనివాసరావు, జర్నలిస్టు జీవీ ఆనంద్ సతీష్ శేషు భారతి, అహ్మద్ భాషా, స్రవంతి తులసి, శ్రీనివాసరావు, చంద్రం, దర్శి ప్రభాకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండినవారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**- పట్టణంలో ఓటర్ అవగాహన ర్యాలీ**

మధిర జనవరి 25 ప్రభాతవార్త:

18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ నాయబ్ తాసిల్దార్ డేవిడ్ కరుణాకర్ ఎంఈఓ వై ప్రభాకర్ కోరారు. ఆదివారంజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల



నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఈ ర్యాలీలో అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు బిఎల్వోలు వార్డ్ ఆఫీసర్లు మున్సిపాలిటీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కవిత్వంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్..

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకటరావు పుట్టినరోజును పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలోని పలువురు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భద్రాచలం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావును కలసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించారు గౌరవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్యామల రవివర్మ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్ట శివాజీ కవిత్వంతో కూడిన ఫోటో ఫ్రేమ్ ఎమ్మెల్యేకు అందజేశారు సర్పంచ్ రవి వర్మ తాను రచించిన కవిత్వాన్ని ఎమ్మెల్యేకు వినిపించారు "ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే హృదయం తన బలమైన ఆయుధమని"ఇలా 12 వాక్యాలతో కూడిన కవితను వినిపించగా అక్కడ ఉన్న ఎమ్మెల్యేతో పాటు అందరూ హర్షధ్వానాలతో సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టశివాజీ తోట మల్ల సుధాకర్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రప్రభ వాహనంపై దర్శన మిచ్చిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి

**మధిర జనవరి,25 ప్రభాతవార్త:** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని దేవాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. పట్టణంలో వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారు అత్యంత శోభాయమానమైన చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి మంగళశాసనాలు(ఆశీస్సులు) పొందారు



# రాజ్యశ్యామల యాగంలో పాల్గొన్న మంత్రి తుమ్మల దంపతులు...

**సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త:** సత్తుపల్లి పట్టణ శివారులోని పెద్ద వంతెన సమీపంలో శ్రీ విఘ్నేశ్వర దేవాలయ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత నవ చండి రాజ్యశ్యామల యాగములో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబ ల తో అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆదివారం సాయంత్రం ప్రత్యేక పూజలు చేయించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి...

**- కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి...**

**- మంత్రిని కలిసిన గుగులోత్ రాజేష్ నాయక్**

**కొత్తగూడెం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆదేశాలు ఇప్పించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ కోరారు. ఈమేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వం వారి చేసిన జి.ఓ. ట్రైబల్ వెల్ఫేర్ జి.ఓ.ఎమ్.ఎస్.18, తేది: 16072024, ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ద్వారాగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కమిటి తీర్మానం చేసి 100 రిజర్వేషన్లు అమలు చేయాలనిఅన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నోటిఫికేషన్ ప్రకటనలో, ఆర్టికల్ 244(1) అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణమే రిజర్వేషన్ అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆదేశాలు ఇప్పించాలని కోరారు.

## కొత్త సూరారంలో 11 కేవీ ఫీడర్ బ్రేక్‌డౌన్

**- విద్యుత్ సరఫరా పునరుద్ధరణ**

**పాల్వంచ టౌన్,జనవరి 25(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్త సూరారం ప్రాంతంలో శనివారం నాడు11 కేవీ లైన్ తెగడం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.దీంతో స్థానికంగా కొత్త సూరారం,పాత సూరారం, పాండురంగాపురం గ్రామాల గృహ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దేంతో సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ (టీఎస్ ఎన్పీడీసీఎల్) అధికారులు,సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.సమస్యను గుర్తించిన అనంతరం కండక్టర్ రీస్టింగ్ పనులను తక్షణమే చేపట్టారు.సాంకేతిక లోపాలను సరిచేసి అవసరమైన మరమ్మతులు పూర్తిచేయడంతో విద్యుత్ సరఫరాను విజయవంతంగా పునరుద్ధరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఫీడర్ లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా ఏవైనా విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పాల్వంచ 4వ డివిజన్ కార్పొరేటర్ బరిలో బీజేపీ అభ్యర్థి చెరుకు భాగ్యలక్ష్మి

**పాల్వంచ టౌన్,జనవరి 25(ప్రభాత వార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాల్వంచ 4వ డివిజన్ కార్పొరేటర్‌గా బీజేపీ పార్టీ తరఫున చెరుకు భాగ్యలక్ష్మి బరిలో నిలిచారు. బీజేపీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆమె ఎన్నికల పోటీలోకి దిగారు.ఈ సందర్భంగా చెరుకు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ,డివిజన్‌లో ఉన్న ప్రతి సమస్యపై ముందుండి పోరాడతానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.చెరుకు భాగ్యలక్ష్మి కేటీపీఎస్ ఉద్యోగి చెరుకు అశోక్ సతీమణి కావడం విశేషం.

## జిల్లా పార్టీ కార్యక్రమాలు బాగున్నాయి...

**- ప్రశంసించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**

**పాల్వంచ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి గెస్ట్ హౌస్‌లో కేంద్ర మంత్రి మంత్రి జి. కిషన్ రెడ్డిని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, రాబోయే మున్సిపల్ ఎన్నికలు, పార్టీ సంస్థాగత బలోపేతం, అలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ఆదేశించారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ... బీజేపీ శ్రేణులు ప్రజలకు చేరువగా ఉండి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి జిల్లా స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు.

## నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఆహార భద్రతాధికారి శరత్**

**కొత్తగూడెం, జనవరి 25 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని చిన్న మరియు పెద్ద ఆహార వ్యాపార సంస్థలకు ఫోన్ ద్వారా కొంతమంది వ్యక్తులు తమను ఆహార భద్రత శాఖకు చెందిన అధికారులుగా పరిచయం చేసుకుని అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా ఆహార భద్రత శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక వ్యక్తి తనను "ఫుడ్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ నాయుడు"గా పరిచయం చేసుకుంటూ మొబైల్ నంబర్ 8886397761 నుండి ఆహార వ్యాపారదారులకు ఫోన్ చేసి డబ్బులు కోరుతున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తికి ఆహార భద్రత శాఖతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలియజేశారు. అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ఆహార వ్యాపార సంస్థల యజమానులు ఇలాంటి ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, ఫోన్, యూపీఐ లేదా నగదు రూపంలో ఎవరికి కూడా డబ్బులు చెల్లించవద్దని జిల్లా ఆహార భద్రత శాఖ సూచిస్తోంది. అధికారుల పేరుతో డబ్బులు అడగడం పూర్తిగా మోసంగా భావించాల్సిందిగా తెలియజేశారు. ఆహార భద్రత శాఖకు సంబంధించిన లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు మరియు ఫీజులు కేవలం అధికారిక విధానంలో మాత్రమే వసూలు చేయబడతాయని, వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా ఎలాంటి చెల్లింపులు ఉండవని మరోసారి స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ ఫోన్ కాల్స్ లేదా మోసపూరిత ప్రయత్నాలు ఎదురైనట్లయితే వెంటనే జిల్లా ఆహార భద్రత శాఖ, పాల్వంచలోని ఐడీఓసీ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎఫ్3 వద్ద సమాచారం అందించాలని వ్యాపారదారులకు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ తెలిపారు.

## శ్రీ రామాలయ భజన మందిరంలో ఆదిత్య హృదయ హోమం

**పాల్వంచ టౌన్,జనవరి 25(ప్రభాతవార్త):**



పాల్వంచ మార్కెట్‌లోని శ్రీ రామాలయ భజన మందిరం నందు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 8 గంటలకు ఆదిత్య హృదయ హోమ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, హోమంలో సమర్పణలు చేసి, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులు శ్రీరామచంద్రుని అనుగ్రహం కోసం ప్రార్థనలు చేసి, ఆధ్యాత్మిక ఆనందంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రథసప్తమి వంటి శుభదినాన ఆదిత్య హృదయ హోమం నిర్వహించడం వల్ల శాంతి, ఆరోగ్యం, సౌభాగ్యం కలుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం భక్తుల నినాదాలతో జై శ్రీమన్నారాయణజై శ్రీరామ్.. జై జై శ్రీరామ్ అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రజలే పాలకులను ఎన్నుకునే అత్యున్నత హక్కు ఓటు హక్కు

**- ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం పరుచుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 25 ప్రభాతవార్త:**




ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా, సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నూతన ఓటర్లతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులను ఎన్నుకునే అత్యున్నత హక్కు ఓటు హక్కు అని అన్నారు. ప్రజల అభిప్రాయాలకు ఆమోదయోగ్యంగా, ఎక్కువమంది ఆదరణ పొందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని తెలిపారు. గతంలో ఓటు హక్కు సాధన కోసం అనేక త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి పౌరుడు ఓటు హక్కు విలువ, విశిష్టతను అవగాహన చేసుకునేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో తన పాత్రను గుర్తించేందుకు ఒక మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నూతన ఓటర్లు, యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నూతన ఓటర్లు, యువత, ప్రజలు, అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా "భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతామని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా మా ఓటు హక్కును వినియోగిస్తాము" అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగం, పై నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య విలువలు, ఓటు ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ రైల్వే స్టేషన్ వరకు కొనసాగగా, ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువత, నూతన ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి పరంధామ రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్ , పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, ఎన్నికల ట్రైనర్ సాయి కృష్ణ,ఎన్నికల సిబ్బంది నవీన్,సంబంధిత శాఖల అధికారులు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



# సంఘం సేవలను విస్తృతం చేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**

సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేస్తూ, సభ్యులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, ఎంఎల్సీ తాతా మధు అన్నారు. కమ్మ మహాజన సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘం స్థాపన లక్ష్యాలకు అనుగుణంగా సేవా దృక్పథంతో ముందుకు సాగితేనే సమాజంలో మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సంఘం చేపట్టిన విద్య, వైద్య, సామాజిక సహాయ కార్యక్రమాలు సభ్యుల్లో విశ్వాసాన్ని పెంచాయని తెలిపారు. భవిష్యత్తులో సేవలను మరింత విస్తృతం చేయాలంటే సభ్యుల ఐక్యతతో పాటు చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, సభ్యుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి సభ్యునికి హెల్త్ కార్డులు అందించి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. యువతను సంఘ కార్యకలాపాల్లో చురుకుగా భాగస్వాములుగా చేయాలని, మహిళల పాత్రను మరింత పెంచితే సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యదర్శి చావా రాము గత ఏడాది కాలంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై సభకు సమగ్ర నివేదికను సమర్పించారు. విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు, సామాజిక సమస్యలపై సంఘం స్పందించిన



సందర్భాలను వివరించారు. ఈ కార్యక్రమాలకు సభ్యుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం ఇస్తూ సభ్యుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి సభ్యునికి హెల్త్ కార్డులు అందించాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే యువత, మహిళలను సంఘ కార్యకలాపాల్లో మరింత చురుకుగా భాగస్వాములుగా చేయాలని నిర్ణయించారు. సంఘం బలోపేతానికి సభ్యులందరూ ఐక్యంగా, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ ప్రసాద్ తుమ్మలపల్లి నాగేశ్వరరావు, బండి రవికుమార్, తాళ్లూరి మురళీకృష్ణతో పాటు సంఘం పెద్దలు కాటంనేని రమేష్, మందడపు సుధాకర్, కండెపనేని రత్నాకర్, సామినేని హరిప్రసాద్, బండి మాధవరావు, నూతలపాటి నాగేశ్వరరావు, లక్ష్మయ్య, చంద్రశేఖర్, మందపల్లి జనార్దన్, చింతనిప్పు కృష్ణచైతన్య, వైవి, పాపారావు, పోటు శరత్, పొట్ల ప్రభాకర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.




# మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలి..

**- క్రీడా స్ఫూర్తితో ఆడుతూ ముందుకు సాగండి..**

**- ఖమ్మం గడ్డపై ఇందిరాగాంధీ సీనియర్ మహిళ ట20 జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం..**

**- పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్...**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**

క్రీడా స్ఫూర్తితో ఆడి ముందుకు సాగుతూ.. మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు.. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ సీనియర్ మహిళ టి 20 జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని వారన్నారు. తొలుత క్రీడాకారుల పరిచయ వేదిక అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాట్లాడారు. ఖమ్మం జిల్లా ఉద్యమాలు, కళాకారులు, క్రీడాకారులకు నిలయమని, ఖమ్మం జిల్లా చైతన్య వంతమైన జిల్లా అని తమ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతుందని వారన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ స్థాయి క్రీడాకారుల నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిని వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శింపచేశారని, ఏ డబ్ల్యూ టీ 20 సి ఏ, ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కోచ్, నిర్వాహకులు మహమ్మద్ మతీన్ సారధ్యంలో జాతీయస్థాయి మహిళా క్రికెట్ పోటీలు ఖమ్మం గడ్డపై జరపడం హర్షనీయమని వారన్నారు.. పలు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడపై ఉన్న మక్కువతో జాతీయస్థాయిలో తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఇక్కడి వరకు రావడం సాధారణ విషయం కాదని, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఇండియా తరఫున రిప్రజెంట్ చేసే స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షి ంచారు, ఈటోర్నమెంట్ నిర్వహణలో ముందుకు వచ్చిన



ప్రతి దాతలకు, రాజస్థాన్ మార్బుల్స్, ఇతర దాతలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ క్రికెట్ క్రీడలో ప్రతి ఒక్కరు మరో మిథాలీ రాజ్ కావాలని ఆ దిశగా తమ క్రీడా పటిమను చూపాలని వారు కోరారు. తొలుత జాతీయ గీతంతో క్రీడ పోటీల నిర్వహణ ప్రారంభం కాగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని టాస్ వేయగా తమిళనాడు వర్సెస్ ఉత్తరప్రదేశ్ జట్లలో టాస్ గెలిచిన ఉత్తరప్రదేశ్ జట్టు బ్యాటింగ్ ను ఎంచుకుంది. తమిళనాడు జట్టుపై ఉత్తరప్రదేశ్ జట్టు విజయం సాధించింది. నాలుగు కెమెరాలతో డి ఎన్ బి న్యూస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారాలు జరిగాయి. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ మహిళా నాయకురాలు సుగుణ, రాజస్థాన్ మార్బుల్స్ అధినేత గుజ్జర్ బావర్ జి, నిర్వాహకులు ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఆలిండియాటి 20 ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ సందీప్ ఆర్య, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు చోటేబాబా, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, అఫీషియల్ అంపైర్స్ నైనా, ప్రియా, సంస్కృతి, సయ్యద్ ఫైసల్ అహ్మద్, సీనియర్ జర్నలిస్టు షేక్ జానీపాషా, టి డ బ్ల్యూ జె ఎ ఫ్ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవ్, ఖమ్మం జిల్లా కెమెరామెన్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఫయాజ్, గణేష్, ఉపాధ్యక్షులు అర్షద్, కోశాధికారి యూసఫ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు తెలుగుదేశంపార్టీ అధిష్టానం ఆదేశాలతో సిద్ధమవుతుంది

**ఖమ్మం అర్బన్, జనవరి 23(ప్రభాత వార్త):** తెలుగుదేశం పార్టీ ఖమ్మం కార్యాలయంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశం లో రేపు



జరగబోయే రాష్ట్ర పార్టీ ఆదేశాలతో మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని, ఆ పార్టీ జిల్లా నాయకులు తెలియచేసారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో పోటీకి నాయకులు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశం మేరకు పిలుపు రాగానే కలసి వచ్చే పార్టీలతో పోటీ చేయటానికి సిద్ధమని వారన్నారు. ఒకటి రెండు రోజులలో అధికారిక ప్రకటన వస్తుందన్నారు. ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని పలు సమస్యలపై గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రేసు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టటంలో తెలుగుదేశం పార్టీ అనేక పోరాటాలను చేసి ప్రభుత్వ మెడలను వంచి ప్రజా సమస్యల పరిష్కారం చేయటంలో తెలుగుదేశం పార్టీ ముందుంజలో వున్నదని వారు తెలియచేసారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారు మొదలు పెట్టిన సీతారామ ప్రాజెక్టును గత ప్రభుత్వం ఇప్పటి అధికార పక్షం అటకెక్కించిన తీరును ఎండగట్టి చంద్రబాబు తయారు చేయించిన పాత డిపిఆర్ ప్రకారమే తెలుగుదేశం పార్టీ పోరాట ఫలితంగా సీతారామ ప్రాజెక్ట్ కి నిధులు మంజూరు చేసారని వారన్నారు. పాలేరు చెరువులో సీతారామ నీరు పారిస్తే ఉమ్మడి జిల్లా మొత్తం పారుతాయని కావున చంద్రబాబు నాయుడు గారు తయారు చేసిన డిపిఆర్ ద్వారా నే ప్రాజెక్ట్ నిర్మాణం జరగాలన్నారు. కావున వచ్చే మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కే ఓటు అడిగే హక్కు వుందని వారన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికలలో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని వారు ధీమా వ్యక్తం చేసారు. ఈ సమావేశం లో కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మల్లెంపాటి అప్పారావు, గివిగిగేది రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కర్ రావు , నాగార్జున శ్రీనివాస్ , గడిపూడి వెంకటేశ్వరావు, బోయిన వెంకన్న, నల్లమోతు సత్యనారాయణ , పాలడుగు క్రిష్ణ ప్రసాద్ , చుండూరు రాజరాజేశ్వరి, బోడేపూడి రవికుమార్, కామినేని శ్రీనివాస్ రావు , చావా రఘు, మల్లెంపాటి లహరిన్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన వారికే టికెట్లు...!

**- పైరవీలకు తావులేదు.. వారసత్వానికి చోటులేదు..**

**- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత నాది..**

**- శివరాత్రిలోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి**

**- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :**

మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది.. మనమంతా సిద్ధం కావాలి. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం. పైరవీలకు ఇక్కడ తావులేదు. జనం కోరుకునే వ్యక్తికే బిఫామ్ అందుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వార్డుల నుంచి తరలివచ్చిన పార్టీ ఇంచార్జీలు, ముఖ్య నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

**- సర్వేల ఆధారంగానే ఎంపిక**

టికెట్ల కేటాయింపుపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "వారసత్వ రాజకీయాలకు నా వద్ద చోటు లేదు. నా రక్తసంబంధీకులకు ఎవరికీ టికెట్లు ఇవ్వను. ఇప్పటికే రెండు మూడు బృందాలతో క్షేత్రస్థాయిలో సర్వేలు చేయిస్తున్నాం. ప్రజలు ఎవరినైతే ఆదరిస్తారో, ఎవరికైతే గెలిచే సత్తా ఉందో వారికే అవకాశం దక్కుతుంది. ఓటర్ల మనసు గెలుచుకున్న వారే అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు" అని పేర్కొన్నారు.

**- రెచ్చగొడితే మోసపోవద్దు**

పార్టీలో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అసంతృప్తితో ఇతర పార్టీల వైపు చూడవద్దని మంత్రి సూచించారు. "అధికారంలో ఉన్నాం కాబట్టి అందరికీ ఏదో ఒక రూపంలో సముచిత స్థానం కల్పిస్తాం. కొందరిని కోఆప్షన్ సభ్యులుగా, మరికొందరికి నామినేటెడ్ పదవుల ద్వారా గౌరవిస్తాం. పార్టీని కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని ఎవరైనా రెచ్చగొడితే మోసపోవద్దు. అటువంటి వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది" అని హెచ్చరించారు.

**- మోడల్ మున్సిపాలిటీగా చేయడమే లక్ష్యం**

ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చడమే తన



లక్ష్యమని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15న శివరాత్రి లోపు ఎన్నికలు, కౌంటింగ్, ప్రమాణ స్వీకార కార్యక్రమం అంతా పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**- కార్యకర్తలే నా బలం**

"మీరు నా కళ్ళు, చెవుల వంటి వారు. మీ కష్టమే నాకు గౌరవం. నేను ఎప్పుడూ కార్యకర్తలను విస్మరించను. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండే వారికే నా మద్దతు ఉంటుంది" అని మంత్రి పొంగులేటి ఉద్ఘాటించారు. అనంతరం ఒక్కో వార్డు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించి, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# అశ్వాపురంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సుడిగాలి పర్యటన

- పలువురికి పరామర్శలు, ఆశీర్వాదాలు
- చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయూత
- క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ

అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 25:





పినపాక మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం అశ్వాపురం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలువురిని పరామర్శించారు. పలు శుభకార్యాలలో పాల్గొని దీవించారు. తొలుత కళ్యాణపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, చల్లా రాజేష్ ఇంట్లో తేనీటి విందుకు హాజరై జగ్గారం గ్రామంలో సోడె వెంకటేశ్వర్లు సుజాత కుమార్తెలు సంకీర్తన, రవిత్రేణి ల పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చింతిర్యాల కాలనీ లోని బి ఆర్ ఎస్ నాయకులు పిట్టా శ్రీను తండ్రి ప్రసాద రావు దశదిన కర్మలలో పాల్గొని నివాళులు అర్పించారు. గొల్లగూడెం గ్రామ పంచాయతీ సర్వాయిపాడు బంజర కు చెందిన కుంజా శ్రీను కుమార్తె కుంజా రమ్య శ్రీ(4)ఆకస్మికంగా ఇటీవల మృతి చెందటంతో కుటుంబసభ్యులను పరామర్శించి వారికి రేగా విష్ణు చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం మొండికుంట గ్రామపంచాయతీ లో ఆరోగ్య పరంగా పలు రకాల చికిత్సలు ప్రైవేటు వైద్యశాలలలో చేయించుకొని స్వగృహాలకు వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టకంటి వెంకటరెడ్డి ,మండల శ్రీను, జాలే రామకృష్ణారెడ్డి, మేడవరపు మంగపతిరావు లను వారి స్వగృహాలలో పరామర్శించారు. మొండికుంట గ్రామపంచాయతీ లోని యువతకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసి, క్రీడల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రామచంద్రాపురం గ్రామంలో బొక్కా సాంబశివారెడ్డి కి ఇటీవల ఆక్సిడెంట్ కావటంతో వారిని పరామర్శించారు. నెల్లిపాక పంచాయతీ లో ఇటీవల ఐటీసీ కంపెనీ లో ప్రమాదవశాత్తు గాయపడిన బత్తుల కిషోర్, ప్రమాదం లో గాయపడిన కొండల నాగేశ్వర రావు లను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. తుమ్మలచెరువు గ్రామ పంచాయతీ లో నూతన వధూవరులు ఏలకం నాగార్జున స్వప్న లను ఆశీర్వదించి, మామిళ్ళవాయి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు బండ్ల కృష్ణ సుజాత దంపతుల కుమార్తె షర్మిల పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్నారు. అశ్వాపురం మండలంలో సుడిగాలి పర్యటన చేసి, పలు పరామర్శలతో కార్యకర్తలకు అండగా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఏ ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అశ్వాపురం మండల పర్యటన సందర్భంగా నెల్లిపాక సర్పంచ్ మంద్రు రామకృష్ణ దంపతులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, ఈదర సత్యనారాయణ, కాసరబాద శ్రీనివాస్, సున్నం రాంబాబు, రామగిరి భాస్కర్, గొర్రెముచ్చు వెంకటరమణ, మిట్టకంటి సురేందర్, బొర్రా శ్రీను బాబు, దేరంగుల వెంకన్న, సర్పంచ్ లు లకావత్ రామారావు, కొంద్రు సోమయ్య, కోర్సా అలివేలు, మంద్రు రామకృష్ణ, ఉపసర్పంచులు, వెన్నా అశోక్, లంకెల రమేష్, బొల్లినేని గణేష్, చలమల్ల శివారెడ్డి, గాడిద మహేష్, అమరపురి మహేష్, పాటి చంద్రశేఖర్, కావటి బ్రదర్స్ , కనకమేడల కోటేశ్వర రావు, కంసాని సత్యనారాయణ, శివ్వారపు డాక్టర్ బాబు, బొక్కా శ్రీకాంత్, గజ్జి లోహిత్ యాదవ్, పాయం సీతారాములు, మందా హుస్సేన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

- మణుగూరులో జాతీయ ఓటర్ల దినోత్సవంలో పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25:




మణుగూరు మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజలను చైతన్యపరుస్తూ ఈ ర్యాలీ ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని అయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటే పునాదని, ఓటే వజ్రాయుధమని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. తొలుత నా భారత్ - నా ఓటుభారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు" అనే థీమ్‌తో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఆర్వో నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డి టి రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, శివ సైదులు, రహీం పాషా, కూచిపూడి బాబు, ఐతనబోయిన సతీష్, సిరియాల చైతన్య నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25:



మణుగూరు మున్సిపాలిటీ లోని సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలో మణుగూరు మున్సిపాలిటీ ఏర్పడి దాదాపు 20 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక ప్రజలు, ముఖ్యంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఎన్నికలు లేక, ఉపాధి దొరక్క గిరిజనులు, నిరుపేదల అవస్థలు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ తెలిపారు. 2005లో మణుగూరు మున్సిపాలిటీ (1/70 యాక్ట్ ఏజెన్సీ ప్రాంతం) ఏర్పడినప్పటి నుండి కోర్టు కేసుల కారణంగా అటు పంచాయతీ ఎన్నికలు, ఇటు మున్సిపాలిటీ ఎన్నికలు జరగక పరిపాలన స్తంభించిపోయిన్నట్లు, మున్సిపాలిటీ పేరుతో గ్రామీణ ప్రాంతాలకు వర్తించే100 రోజుల పని (ఉపాధి హామీ పథకం) నిలిపివేయడంతో, స్థానిక గిరిజనులు, నిరుపేదలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇక్కడి ఇళ్లకు సంబంధించిన ధ్రువీకరణలు చెల్లుబాటు కాకపోవడంతో, పేదలు తమ ఇళ్లను కోర్టులో "ష్యూరిటీ" (జామీను)గా పెట్టడానికి కూడా పనికిరావడం లేదని, అధికార యంత్రాంగం కేవలం పన్నుల వసూలుపైనే దృష్టి పెట్టింది తప్ప, ఆస్తి పంపకాలు, పేర్ల మార్పులు వంటి కనీస సేవలను ప్రజలకు అందించడం లేదని, ప్రభుత్వాలు మారుతున్నా మణుగూరు పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారిందని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మణుగూరు మున్సిపాలిటీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని లేదా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ఇక్కడి పేదలను ఆదుకోవాలని మంత్రికి అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.




# వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు పూర్తిగా తొలగించేందుకు చర్యలు

- మణుగూరు మున్సిపాలిటీలో రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించే వంతెనలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 : వర్షాకాలంలో ఎదురయ్యే



సమస్యలు పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తిరుపతి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చేపల మార్కెట్ ఏరియాలో రూ. 50లక్షలు, చాకలి ఐలమ్మ నగర్ లో రూ. 60లక్షల వ్యయంతో నిర్మించే రెండు వంతెనలకు శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తుందన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాకలి ఐలమ్మ నగర్ లో రూ.60 లక్షలు, వ్యయంతో, చే పల మార్కెట్ ఏరియాలో రూ. 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించబోయే బ్రిడ్జిల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. మణుగూరు పట్టణ అభివృద్ధికి ఇది కీలకంగా నిలుస్తుందన్నారు. ఈ బ్రిడ్జిల నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, డీఈ శ్రీనివాస్, ఏఈ సత్య, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, రత్నాకర్, నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ సైదులు, రహీం పాషా, గాండ్ల సురేష్, మాదాడి రాజేష్ గారు, కొలపిన్ని మానస, కృష్ణవేణి, సురేందర్ రెడ్డి, నీరుడు రాంబాబు, పోలమూరి రాజు జీవి , చింతల కృష్ణ, పాతూరి వెంకన్న, బానోతు లక్ష్మణ్, కురం రవి , రాం రెడ్డి, ఆదిలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారించిన సర్పంచ్

పినపాక, ప్రభాతవార్త, జనవరి 25:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామపంచాయతీలో గల ఐలాపురం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానిక సర్పంచ్ స్వప్న ఆదివారం పరిష్కరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో కొత్తగా బోర్‌వెల్ ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించినట్లు సర్పంచ్ తెలిపారు. మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ స్వప్న కు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష, మాజీ ఉపసర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలిపిన దోసపాటి



అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 25 :

భద్రాచలం నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పుట్టినరోజు సందర్బంగా వారిని దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు.

# ఇల్లందు పూర్వవైభవంపై కేంద్రమంత్రి భరోసా!

- "బొగ్గుట్ట"లో అండర్ గ్రౌండ్ మైన్స్ పునరుద్ధరణకు చర్యలు: కిషన్ రెడ్డి
- ముగిసిన 20 ఏళ్ల నిరీక్షణ..
- రైల్వే పునరుద్ధరణకు గ్రీన్ సిగ్నల్
- పూసపల్లి ఓసి పనులు వేగవంతం చేయాలని ఆదేశం
- సింగరేణి సిఎండితో చర్చిస్తానని వెల్లడి

**ఇల్లందు అర్బన్, జనవరి 25, ప్రభాతవార్త:**

శతాబ్ద కాలంగా దేశానికి వెలుగులు పంచిన బొగ్గు గనుల పుట్టినిల్లు ఇల్లందు ప్రాంతానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కొత్తగూడెం పర్యటనకు విచ్చేసిన ఆయనను ఇల్లందు బిజెపి నాయకులు కలిసి ప్రాంతీయ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వలసలు ఆగుతాయి.. ఉపాధి పెరుగుతుందిగనుల మూసివేతతో ఇల్లందులో వ్యాపారాలు కుంటుపడి, యువత పట్టణాలకు వలసపోతున్న పరిస్థితిని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కిషన్ రెడ్డి.. చారిత్రక నేపథ్యం ఉన్న ఇల్లందులో మళ్ళీ అండర్ గ్రౌండ్ మైన్స్ (భూగర్భ గనులు) ఏర్పాటు



చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రధాని మోదీ సైతం అండర్ గ్రౌండ్ మైన్స్ పట్ల సానుకూలంగా ఉన్నారని, ఈ విషయమై త్వరలోనే సింగరేణి సి యం డి తో ప్రత్యేకంగా చర్చిస్తానని భరోసా ఇచ్చారు. నత్తనడకన సాగుతున్న పూసపల్లి ఓపెన్ కాస్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. 20 ఏళ్ల రైలు కల నెరవేరబోతోంది! 1968లో ప్రారంభమై, గత 20 ఏళ్లుగా రద్దయి ఉన్న ఇల్లందు (సింగరేణి) ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలన్న విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. "ఎన్నికల తర్వాత ఇల్లందు బిజెపి ప్రతినిధి బృందం ఢిల్లీకి రావాలి. కేంద్ర రైల్వే మంత్రితో స్వయంగా మాట్లాడి, ఈ ప్రాంత పేద, గిరిజన ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేలా రైలును పునఃప్రారంభిస్తాం" అని మంత్రి ప్రకటించారు. వినతి పత్రం అందించిన వారిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్, ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, సేనాపతి మురళీ కృష్ణ, రేవల్ల సందీప్, వార్డు అభ్యర్థులు సైదులు, బబ్లూ, శివశంకర్, పెద్దబోయిన సునీత తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో తనని ఓడించాలని ఇదంతా: సరిరామ్

**టేకులపల్లి జనవరి 5 ప్రభాతవార్త :**

టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో సరి రామ్ స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఓడించాలని తన భూ సమస్యల గొడవలలో అడ్డు వస్తున్నానని నాపై కక్ష కట్టి ఇదంతా చేయిస్తున్న కొత్త తండా పి మాజీ సర్పంచ్ పాపా నాయక్ తన అనుచరులు రవి రాథోడ్




కావాలని నాపై ఆరోపణలు చేసి ఇదంతా చేస్తున్నారని మా అక్క బిడ్డ విషయం కేసు విషయంలో వాళ్ళ పర్సనల్ గొడవలనే నన్ను అంట కట్టి నాపై ఇదంతా చేస్తున్నారని గ్రామంలో తనను ఓడించి కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిపించుకున్నారని నాపై ఈ నిందలు వేస్తున్నారు వాపోయారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన సర్పంచ్ రమేష్ బాబు

- జేకేఓసి నిర్వాసిత ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వినతి

**ఇల్లందు అర్బన్, జనవరి 25, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు జి. కిషన్ రెడ్డి ని ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు విజయలక్ష్మి ్మ నగర్ గ్రామ పంచాయితీలో నెలకొన్న సమస్యలు జెకె 5 ఓసి విస్తరణలు ప్రభావిత ప్రాంతంగా ఉన్న విజయలక్ష్మి ్మ గారి పంచాయతీ ప్రజల కు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలనీ కేంద్ర మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. సింగరేణికి పుట్టిల్లు అయిన ఇల్లందులో గతంలో అనేక అండర్ గ్రౌండ్ మైన్ ఉన్నాయని , ఏడవని కనుమరు కావడంతో ఇల్లందు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆయనకు తెలిపే మన్నారు. ఈ ప్రాంతాలో ఈ రోజు జెకె5 కొనసాగింపు ఓపెన్ కాస్ట్ పై ఆధారపడి ఉన్నాది, ఆనాడు వాణిజ్య, వ్యాపార సముదాయలకు కేంద్రంగా కళకళ ఆడిన ఈ ప్రాంతం, నేడు అని కోల్పోయి ఉనికి కోసం పోరాటం చేస్తూ వేలవేల బోతుంది అని, ఈ ప్రాంతంలో జెకే5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ తీయబోతున్నా సింగరేణి సంస్థ మా ప్రాంతానికి, ప్రజలకు ఇవ్వాలిసిన విషయాలను తమరి దృష్టికి తీసుకోరావటం జరుగుతుంది. జెకె5 కొనసాగింపు ఓసీ లో ప్రభావితం అయ్యో ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలి, జెకె ఓసీ ప్రాజెక్ట్ ఇళ్ళ కోల్పోతున్నా ప్రతి కుటుంబానికి ఒకే దగ్గర ఇంటి స్థలాలు కేటాయించాలి, జెకె ఓసీ ప్రాజెక్ట్ లో ప్రభావితం కానీ, భూపేష్ నగర్, శేషగిరి బస్తీ మరియు క్వార్టర్స్ ప్రాంతాని రెవిన్యూ కు అప్పగించి తమరి ద్వారా పట్టాలు ఇవ్వాలి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నా (200 యూనిట్ ఉచిత కరెంట్) గృహజ్యోతి పథకం క్వార్టర్స్ ఏరియాలో తక్షణమే వర్తించేలా చేయాలి, ప్రాజెక్ట్ లో ప్రభావితం కానీ భూపేష్ నగర్, శేషగిరి బస్తీ క్వార్టర్స్ ఏరియా లో ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్, ఏర్పాటు మరియు సీసీ రోడ్లు, డ్రైనేజీ, నిర్మాణం చేయాలి విజయలక్ష్మి ్మ నగర్ గ్రామ పంచాయతీలోని,



భూపేష్ నగర్, శేషగిరి బస్తీ సొంత ఇళ్ళ క్వార్టర్స్ రిపేర్ చేసుకొనే అవకాశం ఇవ్వాలి విజయలక్ష్మి ్మ నగర్ గ్రామ పంచాయతీ లో కామ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలి విజయలక్ష్మి ్మ నగర్ గ్రామ పంచాయతీ కి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి జెకె ఓసీ లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చొరవ తీసుకోవాలి సింగరేణి సంస్థ నుండి రావాల్సిన నిధుల నుండి విజయలక్ష్మి గ్రామపంచాయతీకి అధిక నిధులు కేటాయించేలా చరోచూపాలని కోరారు, తమ ప్రాంతానికి, ప్రజలకు న్యాయం చేయాలి అని కోరారుపై అంశాలని ఓపిక విన్న కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి రివ్యూ చేస్తామని సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

- ప్రజాస్వామ్యానికి ఓటు ఆయువుపట్టు
- తహశీల్దార్ బి.సంధ్యారాణి

**చంద్రుగొండ ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ బి సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం2026 పురస్కరించుకుని మండల కేంద్రంలో నీ రెవిన్యూ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, స్థానిక యువత, విద్యార్థులతో కలిసి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం గా ఏర్పడి నిర్భయంగా కుల మత వర్గాలకు అతీతంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని అందరూ కలిసి ఓటరు ప్రతిజ్ఞ



చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2026 సంవత్సరానికి గాను ఓటు కంటే మిన్న ఏదీ లేదు. నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు, ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఇంచార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రఘు, ఏఎస్సై పాపయ్య, కానిస్టేబుల్స్ రాంబాబు, శివ, జూనియర్ అసిస్టెంట్లు, జిపిఓ లు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక పౌరులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బీసీలకు రాజ్యాధికారం రావాలి

**ఇల్లెందు అర్బన్, జనవరి 25, ప్రభాతవార్త :**




బీసీలకు రాజ్యాధికారం రావాలని బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీ నాయకులు మూడవరోజు ఇల్లందు పట్టణంలోని 8,9,10,11,12,13, 14,15 వార్డులలో బీసీ సంఘాల బహుజన యాత్ర నిర్వహించారు. బీసీ సంఘాల బహుజన యాత్రకు పడితల నవీన్,దండు సారయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాణాల శీను,కోటగిరి రాజేందర్ మాట్లాడుతూ రాజకీయాలలో బి సి ల ప్రాధాన్యత పెరగాలనీ త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బి సి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బి సి లురాజకీయ,ఆర్థికఅసమానతలు ఎదుర్కొంటున్నారని వారందరిని చైతన్య పరిచి సమాజం లో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చి దిద్దటమే లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలు 65 శాతం మంది ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికలలో రాహుల్ గాంధీ కామారెడ్డి సభలు లో ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలునిరక్ష్యాంగా వ్యవహరిస్తున్న కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలలో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు బి సి రిజర్వేషన్ ఉద్యమానికి మద్దతు తెలుపాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీలో ఉండే బిసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బహుజనులు ఉన్నప్పటికీ ఓటు బ్యాంకు గానే ఉండి పోతున్నారని, మనం ఐక్యంగా ఉంటే శాసించే స్థాయికి ఎదుగుతామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మామిడి శివ, మునాఫ్, మెరుగు భరత్, స్వామి నాయక్, శేషు, విక్కీ, గోపి, బిసి రిజర్వేషన్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ కాసాని ఐలయ్య వర్ధంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 25:**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో సిపిఎం పార్టీ మండల కమిటీ, పార్టీ శాఖల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ సీనియర్ నేత దివంగత కాసాని ఐలయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంతో పాటు గ్రామాల్లో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎర్రజెండా సిపిఎం పార్టీని పరిచయం చేసిన మొదటి వ్యక్తి ఐలయ్య అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల పక్షాన నిరంతరం ప్రజా పోరాటాలు, భూ పోరాటాలను ఆయన నిర్వహించారని అన్నారు. పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసి పలు సార్లు ఆయన జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనుల తరఫున ముందుండి పోరాటం చేసి ప్రభుత్వాన్ని నిలదీసిన వ్యక్తి ఐలయ్య అని అన్నారు. దీంతోపాటు రైతు, వ్యవసాయ కూలీల పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహించారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం, వ్యవసాయ మార్కెట్ సాధన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, దేవరకొండ కిరణ్, గార్లపాటి పవన్, కోటేశ్వరరావు, బోడ అభిమిత్ర, బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 4 నుండి కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవం

## ఎమ్మెల్యే జారెను ఆహ్వానించిన కమిటీ సభ్యులు

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ



కట్టమైసమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవం ఫిబ్రవరి 4 నుండి 8వ తేదీ వరకు 5 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను దమ్మపేట మండలంలోని గండుగులపల్లి ఆయన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు కలుసుకొని వార్షికోత్సవంకు సంబంధించిన ఆహ్వానపత్రికను అందజేశారు. అదే విధంగా అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే

*దమ్మపేట, జనవరి 25 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును



సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని గండుగులపల్లిలో తుమ్మలను కలుసుకున్న ఆమె సత్తుపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను మంత్రి ద ష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్ళారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని వార్డుల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివ ద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజలకు వివరించే విధంగా పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

*దమ్మపేట, జనవరి 25 ప్రభాతవార్త:*
కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాల ఐక్య పిలుపులో భాగంగా చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. ఆదివారం దమ్మపేటలో వ్యాపార సముదాయాలకు పెట్రోల్ బంకులలో యాజమాన్యాలకు సమ్మె విజయవంతానికై సమ్మె నోటీసులు విస్తృతంగా ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక వర్గం తమ సమస్యలపై పని దినాల కోసం సక్రమమైన పని పరిస్థితులు వేతనాల కోసం దుర్భర పరిస్థితులను తొలగించి కనీస హక్కుల కోసం ఆనాటి కార్మిక వర్గం అనేక త్యాగాలతో కార్మిక హక్కులు చట్టాలు సాధిస్తే బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే దానికోసం లేబర్ కోడ్ లు తెచ్చిందని అన్నారు. ప్రస్తుత లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తున్న తరుణంలో సమస్త కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటిస్తేనే నిరంకుశ పాలకులు వెనకడుగు వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# యాదవులు రాజకీయ శక్తిగా ఎదగాలి

## క్యాలెండర్ ఆవిష్కరణ సభలో మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య

*కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*
యాదవులు తమ సాంప్రదాయమైన గొర్రెల పెంపకం వృత్తి తో పాటు హక్కులు సాధించుకోవాలంటే రాజకీయ నిర్ణేత శక్తి గా ఎదగాలని అ ఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య,రాష్ట్ర నాయ కులు లోడిగ వెంకన్న,దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.చిత్తారు శ్రీహరి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో యాదవ



సంఘం నాయ కులు ఆదివారం క్యాలెండర్ ను ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రంలో గత సర్పంచ్ ఎన్నికలలో గణనీ యంగా గెలిచినప్పటికీ,జనాభా పరంగా ఇంకా మెరుగైన స్థితిలో గెలవాల్సి ఉంద ని, రాబోయే స్థానిక,మున్సిపల్ ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకతీతంగా బీసీ,ఎస్సీ, ఎస్టీలు సహకారంతో యాదవులు ఐకమ త్యంతో ప్రధాన పాత్ర వహించాలని పిలు పునిచ్చారు.యాదవ ప్రముఖులు మాట్లా డుతూ బీసీ వర్గాలలో యాదవులు సం ఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీ యంగా ఎదగలేకపోతున్నామని, అందుకే గొర్రెల వృత్తి తో పాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మేనిఫెస్టోలో ప్రక టించిన విధంగా యాదవులకు ప్రతి కు టుంబానికి రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని, ఇతర కుల సంఘాల మాదిరిగా ప్రమాదవశాత్తు మర ణించిన గొర్రెల సంఘం సభ్యులకు ఎక్స్గ్రే షియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతు ల నాగేశ్వరరావు, పొదిల సతీష్ పొదిలి తిరుపతిరావు కనక బండి విజయలక్ష్మి ్మ రాగం కోటేశ్వరరావు, సత్తి వెంకన్న తోడేటి లింగరాజు, మురిమేకల కోటయ్య వాకధా ని కోటేశ్వరరావు, చిత్తారు సిద్ధు బొల్లి కొమ రయ్య చల్ల వెంకటేష్, వాగదాని రాజు, రాగం బాబురావు తదితరులు పాల్గొ న్నారు.

# ఐద్వా మహాసభలకు తరలిన మహిళలు

## మహిళల పట్ల పాలకుల చిన్న చూపు ఐద్వా నేత ఉమావతి

*కారేపల్లి జనవరి 25 ప్రభాతవార్త*
ఐద్వా జాతీయ మహాసభలు ఆదివారం నుండి హైదరాబాదులో ప్రారంభమయ్యాయి మహాసభ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కారేపల్లి మండలం నుండి మహిళలు బస్సులలో తరలి



వెళ్లారు. ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, మండల అధ్యక్షురాలు సురబాక ధనమ్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ఐద్వా చీరలు ధరించి మహాసభకు బస్సు లో వెళ్లారు. ఈ సందర్భంగా ఐద్వానేత కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ మహిళా సమస్యలపై హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలలో చర్చించి పోరాట ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు మహిళలను చిన్న చూపు చూస్తూ స్థాయి మరిచి మాట్లాడుతున్నారన్నారు . మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కేంద్రంలోని పాలకులే కారణమనిమర్శించారు. సంఘటితంగా మహిళలు పోరాటం ద్వారానే హక్కులు సాధించుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వరలక్షి ్మ, వీరమ్మ, వజ్జా లక్షి ్మ, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ పై దాడి... నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు

*దమ్మపేట రూరల్ జనవరి 25 ప్రభాతవార్త :*
మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామ సర్పంచ్ కూరం అర్జునరావు పై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన కొనకల్ల సురేష్, రమేష్ లు గొల్ల ప్రసాద్ అనే వ్యక్తితో గొడవ పడుతుంటే గొడవను ఆపుదామని వెళ్లిన సర్పంచ్ పై ఉద్దేశ పూర్వకంగా దాడి చేసి, చంపుతామని భయభ్రాంతులకు గురిచేశారని కొనకళ్ళ సురేష్, రమేష్ లపై దమ్మపేట పోలీస్ స్టేషన్లో సర్పంచ్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారు ఇరువురిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం ఒక ప్రత్యేక హక్కు

## దమ్మపేట తాహసిల్దార్ రామ్ నరేష్

*దమ్మపేట రూరల్ జనవరి 25 ప్రభాతవార్త :*
ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం ఒక ప్రత్యేక హక్కు ని దమ్మపేట



తాహసిల్దార్ రామ్ నరేష్ అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా దమ్మపేట లో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ నరేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తులో పౌరుల భాగస్వామ్యాన్ని సూచించే రాజ్యాంగ హక్కు ఓటర్ కే ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్. ఐ. బిక్షమయ్య,మండల తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పేటలో ఎమ్మెల్యే జారె పర్యటన

*అశ్వారావుపేట రూరల్, జనవరి 25 ప్రభాతవార్త:*



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా సోమవారం అశ్వారావుపేటలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు సిఎంఆరఎఫ్ చెక్కులు పంపిణీ, అశ్వారావుపేట పట్టణంలో రూ.50లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన, వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొంటారని కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మున్యాతండా లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

*కారేపల్లి జనవరి 25 ప్రభాతవార్త*
సింగరేణి మండలం రావోజీతండా గ్రామ పంచాయతీలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచింది. శివారు గ్రామమైన మూన్య తండాలో నీటి సరఫరాకు అంతర్గత పైప్ లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు దీంతో స్పందించిన రా ఓ జీ తండా సర్పంచ్ భూక్యాలాలు నాయక్ మాట్లాడుతూ పంచాయితీ ప్రజల దాహార్తిని తీర్చడానికి రంగం లోకి దిగారు. పంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకును తెప్పించి గ్రామస్తులకు నీటి సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యలను తెలిసిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నట్లు తెలిపారు.



# ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

## జాతీయ ఓటరు దినోత్సవంలో రాందాస్ నాయక్ పిలుపు ఓటింగ్ లో పాల్గొని భవితను నిర్దేశించుకోవాలని హితవు

వైరా పట్టణం జనవరి 25 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును ఓటర్లు తప్పక వినియోగించుకోవాలని వక్తలు సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించిన మానవవార కార్యక్రమంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విచ్చేయగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశం వినిపించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారాప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందనిగుర్తుచేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలోచైతన్యాన్నిపెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈసారి మై ఇండియా మై ఓటు నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తోందనిఅన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు. పలు దేశాలలో ఓటింగ్ లేకుండా నియంతృత్వ పాలన జరుగుతోందని, అందుకు భిన్నంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ భారత దేశంలో స్థానిక సంస్థలు మొదలుకుని పార్లమెంటు వరకు క్రమం తప్పకుండా పకడ్బందీగా ఎన్నికలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని అప్పుడేప్రజాస్వామ్యంమరింతగాపరిఢవిల్లుతుందనిసూచించారు. స్వాతంత్రం సిద్ధించిన అనంతరం 1951లో అక్షరాస్యత తక్కువ ఉన్న సమయంలోనూ అందరినీ ఓటింగ్ లో భాగస్వామ్యం చేసేందుకు అప్పటి భారత ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ నేతృత్వంలో ఎలక్షన్ సింబల్ ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలను కూడా అదే స్ఫూర్తితో నిర్వహించాలని, ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్ళు నిండిన వెంటనే ఓటరుగా నమోదు అయ్యేలా ఎలక్షన్ కమిషన్ యువతకు వెసులుబాటు కల్పించిందని ఎమ్మెల్యేసూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మాట్లాడుతూ. . జాతి, కుల, మత, లింగ , వర్ణభేదాలు, బడుగు, బలహీనవర్గాలుఅనేతేడాలేకుండ ాపద్దెనిమిదేళ్లు దాటిన పౌరులందరికీ రాజ్యాంగం ఓటు హక్కునుప్రసాదించి ందనిఅన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను . ఈ కార్యక్రమంలో వైరా తహసిల్దార్ ఎంఈఓ వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు బొర్రా రాజశేఖర్ ముళ్ల పాటి సీతారాములు డాక్టర్ కాపా మురళీకృష్ణ ఏదునూరి సీతారాములు మిట్టపల్లి శ్రీనివాసరావు వీరంశెట్టి సీతారాములు పొదిలి హరినాథ్ ఎడ్లపల్లి వీరయ్య చౌదరి లక్ష్మయ్యకొప్పురావురి శబరినాథ్ దార్నరాజశేఖర్ కట్ల రంగారావు సూర్యదేవర శ్రీధర్ ప మ్మి అశోక్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు లగడపాటి ప్రభాకర్ రావు పాలేటి నరసింహారావు జాలాది రామకృష్ణ ఉద్యోగసంఘాలప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.




## నిజాయితీతో ప్రజాసేవే లక్ష్యంగా 5వ వార్డులో బరిలోకి మల్లు మధులత

వైరా పట్టణం జనవరి 25 ప్రభాతవార్త



వైరా మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 5వ వార్డు కౌన్సిలర్గా మల్లు మధులత పోటీకి సిద్ధమయ్యారు. విద్యావంతురాలు, ధైర్యశీలి, మంచి వ్యక్తిత్వంతో పాటు సహాయం చేసే గుణం, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా గుర్తింపు పొందిన ఆమెకు వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, స్థానిక సమస్యలపై మొదటి నుంచే పోరాటం చేస్తూ వచ్చిన నాయకురాలిగా మల్లు మధులతకు ప్రత్యేక గుర్తింపు ఉంది. యువతలోనూ, మహిళల్లోనూ ఆమెకు మంచి ఆదరణ కనిపిస్తోంది. సేవాభావంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వ్యక్తిగా ఆమెను ప్రజలు చూస్తున్నారు. టీచర్గా, కంప్యూటర్ ట్రైనర్గా పనిచేస్తూ ఎంతోమందికి విద్యను అందించిన మల్లు మధులత, యువతకు ఉద్యోగావకాశాల దిశగా మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ అనుభవంతోనే సమాజ అభివృద్ధి తన బాధ్యతగా భావిస్తూ సోషల్ సర్వీస్ ద్వారాప్రజలకుమరింతచేరువయ్యారు. 5వ వార్డులో తాగునీరు, పారిశుద్ధం, డ్రైనేజీ, రోడ్లు, మహిళా భద్రత వంటి మౌలిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా ఆమెకు స్థానికంగా మంచిపేరుఉంది. సమస్యలను దగ్గరగా చూసి, శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేయాలనే సంకల్పంతోనే ఎన్నికల బరిలోకి దిగినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీ ఫారం కోసం ఎదురుచూస్తున్న మల్లు మధులత, అవసరమైతే రెబల్ అభ్యర్థిగా అయినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. నిజాయితీతో ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆమెకు పార్టీ మద్దతు లభిస్తే 5వ వార్డు అభివృద్ధికికొత్తదిశఏర్పడుతుందనే అభిప్రాయం స్థానికుల్లో బలంగా వినిపిస్తోంది.

## ఘనంగా కల్వ సుజాత జన్మదిన వేడుకలు

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా పట్టణం జనవరి 25 ప్రభాతవార్త

వైరా మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పుట్టినరోజు వేడుకలను జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు అనంతరం వైరాలోని ఆర్టీసీ బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వ సుజాత నిండా నూరేళ్లు నిండు జీవితాన్ని గడిపి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం కల్వ సుజాత పుట్టినరోజు సందర్భంగా 10 కేజీల కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు కొణిజర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి శ్రీనివాసరావు వాసవి క్లబ్ వైభవం వైరా అద్యక్షులు జివివి రవికుమార్ సెక్రటరీ జి చరణ్ కుమార్ ట్రెజరర్ బండారు కృష్ణారావు జిల్లా అధికారి రాయల నాగేశ్వరరావు జిల్లా బాధ్యులు తాటికొండ రాము ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు మైలవరపు శ్రీనివాసరావు అనుమోలు భాస్కరరావు అను మోలు ప్రభాకర్ రావు అనుమోలు శ్రీనివాసరావు ఆత్మకూరు శేషగిరిరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు






## కొణిజర్లలో ఘనంగా ఓటర్స్ దినోత్సవం..

కొణిజర్ల జనవరి 25 ప్రభాత వార్త :

నేషనల్ ఓటర్స్ డేని కొణిజర్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూలు నుండి కొణిజర్ల సెంటర్ రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అరుణ డిప్యూటీ తహసీల్దార్ రాము కొణిజర్ల గ్రామ సర్పంచ్ గూదె పుష్పావతి మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్ నరేష్ జీపీఓ ఎం. గురుమూర్తి బీఎల్ఓలు విద్యార్థుల తోపాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## వాసవి డైమండ్ వనిత క్లబ్బుల సేవలను విస్తరిస్తాం

### నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకుంటాం

### వనమా విశ్వేశ్వరరావు నిరుపేద ఆర్యవైశ్యునికి మోటార్ రిక్షా వితరణ

వైరా పట్టణం జనవరి 25 ప్రభాతవార్త

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాసవి డైమండ్ క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన మిట్టపల్లి దామోదర్ అనే వ్యక్తికి అతని జీవనోపాధి కొరకు మోటార్ రిక్షాని అందజేశారు అనంతరం వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పే రుమాళ్ళకృష్ణమూర్తిమాట్లాడుతూ వాసవి డైమండ్ వాసవి వనితా క్లబ్బుల సేవలను సమాజంలో మరింత విస్తృత పరుస్తామని వెల్లడించారు పేద నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకోవటమే క్లబ్బుల ముఖ్య ఉద్దేశమని వారన్నారు. గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అదే స్ఫూర్తితో నూతన వాసవి క్లబ్బుల అధ్యక్షులు మరింత సేవలకు ముందుకొచ్చి ప్రతి ఒక్క నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను అండగా నిలవాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు వాసవి డైమండ్ క్లబ్ నూతన అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు వాసవి వనిత క్లబ్ నూతన అధ్యక్షురాలు మిట్టపల్లి మహాలక్ష్మి ్మ వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి రాయల అన్నపూర్ణ కోశాధికారి మిట్టపల్లి సుధారాణి సుగ్గల మాధవి రాయల రోజా వెచ్చ మంగతాయారు మోనిక ఆర్యవైశ్య మహాసభ వైరా మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొణతాలపల్లి వెంకట సుజిత్ ఆర్యవైశ్య సంఘ నాయకులు నూకల ప్రసాద్ రావు కొణతాలపల్లి వెంకట సుబ్బారావు మిట్టపల్లి వెంకటరమణ కొల్లా రాంబాబు వజినేపల్లి రవి మిట్టపల్లి జగన్మోహనరావు రంగా సింహాద్రి మిట్టపల్లి నరసింహారావు గజ్జల కృష్ణమూర్తి కొప్పురావూరి శబరినాథ్ గ్రంధి విశ్వేశ్వరరావు ఉడత శ్రీనివాసరావు అవినాష్ గజ్జల భాస్కర్ బోనగిరి సతీష్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు



# మునిసిపల్ గడ్డపై పాగా కోసం పార్టీలు పోత్తులు ఎత్తులు...

**- ఖరారు కానీ అభ్యర్థులు ఎంపిక**

**- ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్...**



**సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త:**
సత్తుపల్లి నియోజకవర్గంలో త్వరలో జరగనున్న సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో అభ్యర్థులు విజయం కోసం ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన వారు ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకొని మున్సిపాలిటీని కైవసం చేసుకోవడానికి వ్యూహాలు ప్రతి వ్యూహాలు పన్నుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి గడ్డ లాంటిది సత్తుపల్లి మున్సిపాలిటీ అని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సత్తుపల్లి పట్టణం నుంచి మూడు వేల మెజార్టీ ఓట్లు సాధించామని, రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని టి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్రకాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పలుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి గెలుపు కోసం దిశా నిర్దేశాలు చేయడం జరిగింది. అదేవిధంగా మున్సిపాలిటీలోని 23 వార్డులు గాను అభ్యర్థుల ఎంపిక విషయం లో కూడా అంగ బలం, ఆర్థిక బలం, ప్రజల్లో గుర్తింపు ఉన్న వ్యక్తుల్ని రంగంలోకి దింపటానికి ప్రత్యేక టీము ద్వారా వార్డుల్లో సర్వే నిర్వహించి అట్టి అభ్యర్థులను ఆయా వార్డులకు సిద్ధం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం , సిపిఐ పార్టీలుకాంగ్రెస్ పార్టీకి ప్రత్యక్షంగా మద్దతు ఇవ్వగా, అట్టి పార్టీలను ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కలుపుకొని పోవటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ గడ్డపై గతంలో రెండు పర్యాయాలు విజయం సాధించామని తిరిగి తమ స్థానాన్ని నిలుపుకోవటానికి ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు ఆ పార్టీ ప్రముఖులు మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో విజయం సాధించడానికి ప్రజల్లో పేరు ఆర్థిక బలం ఉన్న వ్యక్తుల్ని సిద్ధం తీసుకొని ఉన్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. బిజెపి పార్టీ విషయంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులలో అభ్యర్థులను రంగంలోకి దింపి తమ పార్టీ బలం నిరూపించుకుంటామని ఆ పార్టీ వర్గీయులు వ్యక్తం చేస్తున్నారు. ఖరారు కానీ అభ్యర్థులు ఆశావాహుల్లో టెన్షన్.....సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలకు చెందినవారు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆశావహుల్లో నిరుత్సాహం నెలకొంది. ప్రభుత్వం మున్సిపాలిటీలలోని వార్డుల, చైర్మన్ గిరిల రిజర్వేషన్లు ఖరారు చేయటం జరిగింది.అధికార కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే ఒక్కొక్క వార్డుకి నలుగురు చొప్పున ఆశావాహులు ప్రయత్నం చేస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నుండి ఒక్కొక్క వార్డుకి ఇద్దరు చొప్పున ఎంపిక చేసుకొని సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రధాన పార్టీలకు చెందిన ఆశావకులు కొందరు వారి వారి వార్డుల్లో తిరుగుతూ ప్రజలను కలుసుకుంటూ ముందుస్తుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికల షెడ్యూలు నుప్రభుత్వం రేపు మాపో విడుదల చేస్తుందని ప్రచారం జరుగుతుండటంతో ప్రధానపార్టీల నుండి పోటీ చేద్దా మనకున్న ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్ నెలకొంది. ఎంతమంది ఆశావహులు ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీలోని వారికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిర్ణయం తుది నిర్ణయం కానుంది. అలాగే అధికార పార్టీ నీ ఢీకొట్టటానికి గట్టి వ్యక్తుల్ని రంగంలోకి దించడానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిద్ధం చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అంగ బలం ఆర్థిక బలం ఉన్న వ్యక్తుల్ని ఇరు పార్టీలు రంగం లోకి దింపుతుండటంతో ఈ ఎన్నికలు మినీ అసెంబ్లీని తలపించే విధంగా జరగనున్నాయని రాజకీయ పార్టీలు పేర్కొంటున్నాయి.

# దోమల నివారణకై చర్యలు

**కల్లూరు జనవరి 25, ప్రభాతవార్త:**
మండల పరిధి లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ వేము కృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో దోమల నివారణకై చర్యలు చేపట్టారు. ఆదివారం పంచాయతీ పరిధిలో అన్ని రోడ్లలో పంచాయతీ సిబ్బందితో దోమల మందు పిచికారి చేయించారు.గ్రామంలో డ్రైనేజీలు శుభ్రపరిచి, మురుగునీరు నిల్వ లేకుండా పంచాయతీ సిబ్బందితో డ్రైనేజీలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఇండ్లలో పాడుబడ్డ కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, గాజు సీసాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలను సర్పంచ్ కోరారు. ఇప్పటికే గ్రామంలో.ఇప్పటి వరకు మూడు సార్లు దోమల మందు



పిచికారి చేయించినట్లు తెలిపారు. పరిసరాలు శుభ్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ...

**సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త :**
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో తహసిల్దార్ పున్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జలగం వెంగళరావు డిగ్రీ కళాశాల నుంచి 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీని కళాశాల విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా జరిగిన ఈ ర్యాలీ రింగ్ సెంటర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు నిర్వహించి తిరిగి జేవిఆర్ డిగ్రీ కళాశాల వరకు జరిగింది. ఈ ర్యాలీలో ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆర్ఐలు ఉమామహేశ్వర రావు, కే రాజశేఖర్, గ్రామ పాలన అధికారులు




వెంగళరావు, నాగేశ్వరరావు, పాపారావు, పద్మ, తదితరులతో పాటు ఎన్ సి సి సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు.

# సత్తుపల్లి సింగరేణి ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన పిఓ ప్రహ్లాద్....

**- నేడు సిఎండి చేతుల మీదుగా పిఓకి సన్మానం....**

**సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త :**
సత్తుపల్లి సింగరేణి ఏరియాలో జేవిఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్వీఆర్ ప్రహ్లాదును భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగాఏరియా ఉత్తమ అధికారిగా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. జనవరి 26 సందర్భంగా సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో సిఎండి డి కృష్ణ భాస్కర్ ఐఏఎస్ చే ప్రహ్లాదును సన్మానించనున్నారు. సింగరేణిలో ఉత్తమ అధికారులుగా... జనవరి 26 సందర్భంగా సత్తుపల్లి సింగరేణి ఏరియాలో జెవిఆర్, కిష్టారం, ఓపెన్ కాస్ట్ గన్ లో విధులు నిర్వహిస్తున్న ఈ దిగువ తెలిపిన ఉద్యోగులను ఉత్తమ అధికారులుగా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. జే వి ఆర్ ఓ సి లో ఈపీ ఆపరేటర్ గా విధులు నిరుస్తున్న




కాట్ల వెంకటేశ్వర్లను, జె.వి.ఆర్.ఓ.సి11 హెడ్ ఓర్మెన్ పల్లె వేల సూర్య ప్రకాష్ రావు, జేవిఆర్ఓసి 2 ఎలక్ట్రిషియన్ ( ఓసిపి) నీళ్లపాల రామారావు, కన్వేర్ ఆపరేటర్ కిష్టారం ఓసి క్యాదం కోటేశ్వర్, కిష్టారం ఓసి హెడ్ ఓర్మెన్ గంగాధరణి నాగేశ్వరరావు, జే వి ఆర్, ఓ సి, సి హెచ్ పి సీనియర్ అసిస్టెంట్, ఐలూరి ప్రభు శేఖర్ రెడ్డి లను ఎంపిక చేయటం జరిగింది. పైఉత్తమ అధికారులుగా ఎంపికైన అధికారులను 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నూతనంగా ఏర్పాటైన సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం సోమవారం ఉదయం 9:30 కు నూతన సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులను సన్మానించనున్నారు.




# కార్మిక సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించిన ఏఐటీయూసీ నాయకులు...

**సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త:**



సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్ గని లోపనిచేస్తున్న కార్మికుల సమస్యలు, ఈపి ఆపరేటర్ల సమస్యల పైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవఅధ్యక్షు లు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో ఆ సంఘం నాయకులు చర్చలు జరిపారు. కొత్తగూడెం యూనియన్ ఆఫీస్ శేషగిరి భవన్లో జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్ వంగ వెంకట్ లఆధ్వర్యంలో కార్మికుల సమస్యల గురించి ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్యప్రకాష్ జె.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ నరసింహా రావు సత్తుపల్లి బ్రాంచ్ ఆఫీస్ బేరర్ బుగ్గ. సుధాకర్ మహేష్ తదితరులు కలిసి సమస్యల పైన చర్చించడం జరిగింది.

# హెచ్ఎం శైలకుమారినీ ప్రశంసించిన రాష్ట్ర విద్యాశాఖ అధికారులు..

**సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త:**
సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్ శైలకుమారి ని విద్యాశాఖ కార్యదర్శి యోగతా రానా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలచె ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు.ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)అంశంపై శనివారం హైదరాబాదులో టీశాట్ చానల్ లో చర్చలో పాల్గొన్న సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శైలకుమారి విద్యాశాఖ కార్యదర్శియోగితారాణాస్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ల ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఇరువురు అధికారులతో పాటు ప్యానెల్ చర్చలో ఖమ్మం జిల్లా నుండి ఏకైక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా శైలకుమారి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తున్నప్పుడు ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎదురౌతున్న అనుభవాలనుసోదాహరణంగావిశ్లేషణచేస్తూఅధికారులకు ఆమె వివరించారు. విద్యార్థులకు కలుగుతున్న ప్రయోజనాలు,సమస్యలను వివరిస్తూ వాటికి పరిష్కారాలను కూడా చర్చలో పాల్గొన్న శైలకుమారి వివరించారు. విద్యాశాఖ కార్యదర్శియోగితారాణా,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పందిస్తూ క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పర్యవేక్షి స్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మమేకమైనప్పుడేసత్ఫలితాలను విద్యారంగంలో పొందగలమని శైలకుమారిని ప్రశంసించారు.శాలువా జ్ఞాపికలతోఅభినందించారు.ఖమ్మం జిల్లా నుండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయినిగా చర్చలో పాల్గొని అనేక అంశాలను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన శైలకుమారినిసత్తుపల్లి ఎంఈఓ ఎన్.రాజేశ్వరరావు, మండల పరిధిలో గల కాంప్లెక్స్చైర్మెలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శైలకుమారి కి అభినందనలు తెలిపారు.



## జాతీయ సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:

మార్చి 6,7 తేదీల్లో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆదివారం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ



నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం నందు ఆవిష్కరించారు. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్"అనే అంశంపై ఈ జాతీయ సదస్సు జరగనున్నది. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల నుంచి ప్రముఖులు ముఖ్య అతిథులు, వక్తలుగా పాల్గొని పత్ర సమర్పణ చేయనున్నారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, అకాడమిక్ కోఆర్డినేటర్, సదస్సు సంచాలకులు డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నారాయణస్వామి, కళాశాల పూర్వ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది.. అదనపు కలెక్టర్

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :

ఓటు హక్కు అనేది రాజ్యాంగము కల్పించిన వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి అన్నారు. జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కెజీబివి పాఠశాలలో



పరిధిలోని జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు వినియోగంపై అవగహన కల్పించారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఓటు హక్కు ను దుర్వినియోగం చేసుకోకుండా సరియైన అవగాహనతో ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోవాలన్నారు. 18 ఏండ్లు నిండిన, యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. విద్యార్థులతో అధికారులతో, నాయకులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. మానవహారము నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్లు రవీందర్, సంపత్, ఆర్ ఐలు ప్రసాద్, క్రాంతి పాల్గొన్నారు.




## విబిజి రాంజీ పథకం పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు

నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :

విబిజి రాంజీ (వికసిత్ భారత్ రోజ్ గార్) అజివిక మిషన్ గ్రామీణ్ పథకం పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని బిజెపి శ్రేణులు తిప్పికొట్టాలని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలోపాగర్తి సుధాకర్ మాట్లాడుతూప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో విబిజి రాంజీ (వికసిత్ భారత్ రోజ్ గార్) అజివిక మిషన్ గ్రామీణ్ పథకం 2005 చట్టం పార్లమెంట్ లో ఆమోదం పొందినందుకు బిజెపి మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం ఉపాధి కార్మికులకు ఒక వరం అన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి కార్మికులకు 125 రోజులు ఉపాధి హామీ పని లభిస్తుందని అన్నారు, అంతేకాక, నిర్ణిత సమయంలో పని కల్పించనప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నింబంధనను మరింత బలోపేతం చేశారన్నారు. వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు పరిహారం చెల్లించే నింబంధన ఉంటుందని చెప్పారు. ఈ చట్టం కింద 50 శాతం పనులు నేరుగా అమలు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ చట్టం ద్వారా చెరువులు పాఠశాలలు, ఆస్పత్రులు,అంగన్వాడీలు , రోడ్లు, కాల్వలు, షెడ్లు, ఇతర అవసరమైన మౌలిక సదుపాయల నిర్మాణ పనులు చేపట్టనున్నారని చెప్పారు. ఇంకా ఈ చట్టం వ్యవసాయ అవసరాలను కూడా పరిగణలోకి తీసుకుంటుందని, 125 రోజుల ఉపాధికి హామీ ఇస్తూనే ఆయా రాష్ట్రాలను బట్టి పంట సమయంలో సంవత్సరంలో 60 రోజుల కాలానికి పథకం సంబంధిత పనులను నిలిఎవేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారన్నారు. ఈ పథకం పై ప్రతి పక్షాలు చేస్తున్న దృశప్రచారాన్నీ బూత్ స్థాయిలో ప్రతీ కార్యకర్త తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబొయిన గోవిందరావు, కన్వీనర్, కోకన్వీనర్, సూరేపల్లి జ్ఞానరత్నం, కొదమగండ్ల స్వామిదాస్, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కాళంగి వెంకటేశ్వర్లు , పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురానికి ఆదర్శ హంగులు

**రూ. 1.32 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారం**

**ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు**

**లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ప్రాధాన్యం**

ఏదులాపురం జనవరి 25 ప్రభాతవార్త:

ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని వసతులతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పట్టణంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు..... మౌలిక వసతులే లక్ష ్యం.......పట్టణంలోని వివిధ వార్డుల్లో సుమారు రూ. 1.32 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. చైతన్య నగర్, ఆర్ఎస్ నగర్, కేటీఆర్ నగర్, తెల్దారుపల్లి ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్లలో ఏదులాపురం పరిధిలో రూ. 57 కోట్లతో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు వెల్లడించారు. జంక్షన్ల అభివృద్ధి ద్వారా పట్టణ ముఖచిత్రాన్ని మారుస్తామని భరోసా ఇచ్చారు..... ఏప్రిల్ నుంచి మరో విడత ఇండ్లు....పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. "ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రాజకీయాలకు తావులేకుండా, కేవలం అర్హతే ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు వివరించారు.... మహిళా సాధికారతకు ప్రాధాన్యం.... .ఖిఇందిరా మహిళా శక్తిఖిలో భాగంగా ఆర్ఎస్ నగర్‌లో 37 మంది ముస్లిం మైనారిటీ మహిళలకు మంత్రి కుట్టు మిషన్లను అందజేశారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు. అలాగే విద్యార్థుల సంక్షేమం కోసం గురుకులాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను భారీగా పెంచినట్లు గుర్తుచేశారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదల జీవన ప్రమాణాలను పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏదులాపురాన్ని రోడ్లు, డ్రైన్లు, పార్కులతో కూడిన ఖిరోల్ మోడల్ఖి పట్టణంగా మార్చే బాధ్యతను తానే తీసుకుంటున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు.





## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ

నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:

16వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం నేలకొండపల్లి నందు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి పీఎస్ఆర్ సెంటర్ వరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీఎస్ఆర్ సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేశారు. అలాగే, మండల డిప్యూటీ తహసిల్దార్ కనకం నరసింహారావు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు, ఎమ్మార్వైలు ఆలస్యం మధుసూదన్ రావు, అల్లం రవికుమార్, బిఎల్ఓలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెంలో "దుమ్ము" లేస్తుంది

భద్రాచలం !! చర్ల ప్రధాన రహదారిపై దుమ్మి ధూళితో చుక్కలు చూస్తున్న వాహనదారులు

రహదారిపై ప్రళయాన్ని సృష్టిస్తున్న ఇసుక లారీలు

దుమ్మి ధూళితో ఆసుపత్రి పాలవుతున్న ప్రజలు





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

భద్రాచలం ఏజెన్సీలోని ఇటువంటి ప్రళయాన్ని ఇసుక లారీల బీభత్సాన్ని వాహనదారులు మునుపెన్నడు చూడలేదు ఇసుక లారీల వల్ల పట్టపగలే వాహనదారులు చుక్కలను చూస్తున్నారు భద్రాచలం చర్ల ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా తయారయింది విపరీతంగా రహదారిపై తిరుగుతున్న ఇసుక లారీల వల్ల దుమ్మి ధూళి చెలరేగడంతో వాహనదారులు ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు దుమ్ముగూడెం లక్ష్మీనగరం గ్రామాల వద్ద ప్రధాన రహదారి మొత్తం దుమ్మి ధూళితో పట్టపగలే చీకటిని తలపిస్తుంది ప్రభుత్వ ఉన్నతాధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని ప్రజల బాధను గాలికి వదిలేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇకపోతే ఆర్ అండ్ బి శాఖ అసలు ఉందా లేదా అనే సమస్య తలెత్తుతుంది ముఖ్యంగా భద్రాచలం నుండి పర్ణశాల వరకు రహదారి అతి దారుణంగా తయారయింది గతంలో ప్రజలు చేసిన ఆందోళనకి కన్నీరు తుడుపుగా అక్కడక్కడ వెట్ మిక్స్ తో ప్యాచ్ వర్క్ చేసినా మరల గోతులు యథాస్థితికి చేరుకున్నాయి సుమారు 40 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చేసిన పనులు బూడిదలో పోసిన పన్నీరులా మారింది ప్రధాన రహదారి పైకి వాహనాలు ఎక్కాలంటేనే భయం వేస్తోంది ఇకపోతే దుమ్ముగూడెం మండలం నుండి భద్రాచలం వెళ్లి రావాలంటే తిరిగి ఇంటికి చేరుకునే వరకు గ్యారెంటీ లేదు ఇసుక లారీల అతివేగం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి పలు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి పలువురు ఆసుపత్రి పాలై ఆర్థికంగా చిదిగిపోతున్నారు లక్ష్మీనగరం దుమ్ముగూడెం గ్రామాల మధ్య సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారిపైకి భారీగా దుమ్ముధూళి పైకి ఎగిసి పడడంతో పట్ట పగలే వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది కనీసం ఆ రెండు కిలోమీటర్ల మేరకు రహదారిని మరమ్మతులు చేసి రోడ్డుపై ఉన్న దుమ్మి దూళిని తొలగించాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు

**ఆసుపత్రిపాలవుతున్న ప్రజలు..**

దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి లక్ష్మీనగరం వరకు రహదారిపై భారీగా దుమ్మి ధూళి ఎగిసిపడుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు వాహనదారులు అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్నారు. ఇటీవల ములకపాడు గ్రామానికి చెందిన పలువురు దగ్గు జలుబుతో ఆసుపత్రికి వెళ్ళగా డస్ట్ వల్ల అనారోగ్యం పాలవుతున్నట్లు డాక్టర్లు వారికి చెబుతున్నారు వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వేల రూపాయలు ఖర్చు పెట్టడంతో ఆర్థికంగా చిదిగిపోతున్నారు

**ఇసుక లారీలతో పలు ప్రమాదాలు..**

ఇసుక లారీలు రహదారిపై సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు అతివేగంతో సుమారు రోజుకి వందల లారీలు వెళ్లడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి మితిమీరిన వేగంతో అడ్డు అదుపు లేకుండా వెళ్తున్న లారీలు పలు వాహనాలను ఢీకొట్టిన సంఘటనలు ఉన్నాయి దీంతో పలువురి ప్రాణాలు గాలిలో కలిసిపోగా మరి కొంతమంది ఆసుపత్రిపాలై ఇంటివద్దె మంచాన పడ్డారు వాహనాల స్పీడ్ కు బ్రేకులు వేసే అధికారులు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి

**ఇబ్బందులు పడుతున్న పర్ణశాల యాత్రికులు**

ఇదివరకు ఎన్నడూ లేని విధంగా భద్రాచలం చర్ల ప్రధాన రహదారిపై మితిమీరిన ఇసుక లారీలు వాహనాల వల్ల రహదారి గోతులు మయంగా ఉండడంతో దేశం నలుమూలల నుండి దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు వచ్చే యాత్రికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు సుదూర ప్రాంతాల నుండి సులువుగా హాయిగా భద్రాచలం చేరుకుంటున్న యాత్రికులు భద్రాచలం నుండి పర్ణశాల వెళ్లాలంటే నరకాన్ని చూస్తున్నారు ఇకపై ఈ రహదారిపై రాకూడదనే నిర్ణయానికి వస్తున్నారు అంతలా వారి హృదయాలు బాధపడుతున్నాయి అంటే ఈ రహదారి ఏ దుస్థితిలో ఉందో అర్థమవుతుంది

**ఇసుక లారీల వల్లే రహదారి శిథిలావస్థకు**

కేవలం ఇసుక లారీలు అధిక లోడుతో ఈ రహదారిపై వెళ్లడం వల్లే భద్రాచలం చర్ల రహదారికి ఈ దుస్థితి ఏర్పడింది మేడారం జాతర సందర్భంగా ఇసుక లారీలను ఏటూరు నాగారం వైపు కు అధికారులు అనుమతించకపోవడంతో వెంకటాపురం నుండి వందలాది ఇసుక లారీలు మొత్తం భద్రాచలం వైపుకు వస్తున్నాయి దీంతో కొద్దో గొప్పో మంచిగా ఉన్న రహదారి కూడా శిథిలావస్థకు చేరుకొని గోతుల మయంగా మారింది

**కలెక్టర్ గారు దృష్టి సారించండి...**

ఈ ప్రాంత ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని పలువురు వాహనదారులు ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు ప్రజల బాగోగులు పట్టించుకునే ఉన్నతాధికారిగా ఈ రహదారి మరమ్మత్తులకు చొరవ చూపాలని ముఖ్యంగా దుమ్ముగూడెం నుండి లక్ష్మీనగరం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేరకు నూతన రహదారిని నిర్మించి వాహనదారులకు కొద్దిగయినా ఉపసమనాన్ని ఇవ్వాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో 'క్లీన్ స్వీప్' లక్ష్యంగా పనిచేయాలి

**పార్టీ గెలుపే పరమావధిగా అందరూ సమన్వయంతో సాగాలి**

**సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఇల్లందు నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మున్సిపల్ ముఖ్య నేతలు, ఆశావహులతో మంత్రి సమావేశం నిర్వహించారు.

**త్వరలోనే ఎన్నికల నగారా**

ఎన్నికల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం



కానుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "వచ్చే నెల మధ్య నాటికి ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పుడే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

**పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక**

టికెట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రజల ఆమోదం, అభ్యర్థి యోగ్యత ఆధారంగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించి, ఆ నివేదికల ప్రకారమే బిఫామ్ ఇస్తామని వెల్లడించారు. పార్టీ పట్ల విధేయత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా అర్హులకే సీట్లు దక్కుతాయని భరోసా ఇచ్చారు.

**క్రమశిక్షణే ముఖ్యం.. అందరికీ సముచిత స్థానం**

పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి కోరారు. "ఒకే వార్డులో ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటం సహజం. కానీ బిఫామ్ ఒకరికే దక్కుతుంది. టికెట్ రాని మిత్రులు ఆందోళన చెందవద్దు.

పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి, భవిష్యత్తులో కోఆప్షన్ సభ్యులుగా లేదా ప్రభుత్వంలోని ఇతర పదవుల ద్వారా వారి రాజకీయ గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత నాదే" అని హామీ ఇచ్చారు.

పార్టీ లైన్ దాటకుండా, ప్రతి ఒక్కరూ అధికారిక అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధికి నిధుల వెల్లువ**

"ఇల్లందు అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను కేటాయించాం. మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో మన అభ్యర్థులను గెలిపిస్తే,

భవిష్యత్తులో మరింత భారీగా నిధులు తీసుకువచ్చి ఇల్లందు రూపురేఖలు మారుస్తా" అని మంత్రి వాగ్దానం చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకుంటానని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.



# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

**అదనపు కలెక్టర్**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :**

ఓటు హక్కు అనేది రాజ్యాంగము కల్పించిన వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి అన్నారు. జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కెజీబివి పాఠశాలలో పరిధిలోని జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు వినియోగంపై అవగహన కల్పించారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఓటు హక్కు ను దుర్వినియోగం చేసుకోకుండా సరియైన అవగాహనతో ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోవా లన్నారు. 18 ఏండ్లు నిండిన, యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. విద్యార్థులతో అధికారులతో, నాయకులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. మానవహారము నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్లు రవీందర్, సంపత్, ఆర్ ఐలు ప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాల కిర్తిపతాకం..

**"గణతంత్ర" భారతదేశం.**

**.నేడు 77రిపబ్లిక్ డే వేడుకలకు యావత్ దేశం ముస్తాబు..**

**వికసిత భారత్ అభివృద్ధికి మొక్కవోని కార్యకృషి...**

**వేళ్ళూనుతున్న లంచావినీతి .....**

**దేశ సంపదంతా సంపన్నుల పిడికిళ్లలో....**

**స్వతంత్ర దేశంలో నేటికీ తాండవిస్తున్న విస్తుగొలిపే ఆకలి కేకలు...**

*కొణిజర్ల జనవరి 25 ప్రభాత వార్త :*

దేశం పుట్టింది మొదలు స్వదేశంలో, రాజులు రాజ్యాల పాలనలో ప్రజలు సుబిక్షంగా విలసిల్లినా, అ తధనంతర పరిణామాల్లో ఏర్పడ్డ సంస్థానాలకు తోడు ఎన్నో విదేశీ దండయాత్రపోరాటాలతో అసువులు బాసిన నాటి రాజుల కాలం ముగింపుతో నవాబులు, దొరలు, గాడీల,విదేశీయుల కర్కశత్వ పాలనతో నాటి ప్రజలు నెత్తిన బానిస పొద్దు పొడవంతో,ఆకలి కేకలతో అలమటిస్తూ పీనుగలెత్తిన దుర్వస్థ సమాజంపై నాటి మహనీయులు నడుం బిగించి స్వతంత్ర పోరాటమెత్తి, ప్రాణ త్యాగాలు అర్పిస్తూనే మరణమా... స్వాతంత్రమా అనే పంథాతో ముందుకు సాగి స్వతంత్ర భారత దేశాన్ని సాధించి పెట్టిన నాటి మహనీయుల పోరాట కీర్తి ఘనత అజరామమే.. అట్టి నేడు స్వేచ్ఛా వాయువులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు సారథ్యంలో, ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యంగాన్ని సొంతంగా రూపొందించి,1950 జనవరి 26న అధికారికంగా భారత శాసనంగా ఆమోదించుకొని ప్రత్యేక పరిపాలనకు పునాదులద్దినారు .దీనితో మనదేశం పరిపూర్ణంగా స్వేచ్ఛ, సమానత్వం,సార్వభౌమ, సామ్యవాద,లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా విరాజిల్లుతూ పేదరికం లేని విరక్షత భారత్ లక్ష్య సాధనగా ప్రభుత్వాలు అభివృద్ధికి పురోభివృద్ధి బాటలు పడుతూ.. నేడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు యావత్ దేశ ప్రజలు జరుపుకోవడం సంగర్వసంతోషమే... అట్టి పండుగలో దేశ ప్రజలమైన మనమందరం కూడా పాలి భాగస్తులమై, మహనీయులకు ఘన నివాళులర్పించి,జాతీయ జండాకు వందనం సమర్పించడం మన భాద్యత.

**వికసిత భారత్ లక్ష్యంగా మొక్కవోని కార్యాకృషి...**

భారతదేశానికి స్వాతంత్రం సాధించుకున్న నాటినుండి నేటి వరకు ఆయా ప్రభుత్వాల పాలకులు అకుంఠిత దీక్షతో పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంగా ముందుకు సాగుతూ, అభివృద్ధి,సంక్షేమ,పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించేలా బహుళ ప్రాయోజిత కార్యక్రమాలు చేపడుతూ పేదరికం చాలావరకు తగ్గించడంలో మొక్కవోని కార్యాకృషి వహించిన ఘనత ప్రపంచానికి ఆదర్శపాఠం..

**వేళ్ళూనుకుంటున్న అవినీతి....**

మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కలెక్టర్ మొదలుకొని అటెండర్ ఉద్యోగి వరకూ..? కొందరు ప్రబుద్ధులు అవినీతి లంచావతారులుగా ఏర్పడి దేశ సంపదను అందిన కాడికి దోచుకుంటూ, పోగేసిన నల్లధనాన్ని దేశవిదేశాల బ్యాంకులు, స్విస్ బ్యాంకుల్లో గుట్టు చప్పుడు కాకుండా దాచి ప్రజాభివృద్ధికి కంటకకుంటుగా మారిందనడంలో అతిశయోక్తి కాదనడానికి సాక్షాత్తు ప్రధాని మోడీనే ఎన్నికల మేనిఫెస్టోలో విదేశాల్లో ఉన్న వేల కోట్ల నల్లధనాన్ని భారత్కు రప్పించి ప్రజలకు పంచుతామనే హామీ ఇచ్చిన మాట తెలిసిందే కాగా.. కాగా ఆ దిశగా ప్రభుత్వాలు ముందడుగు వేయకపోవడం వెనుక అంతర్యం ప్రజలకు తెలవాల్సి ఉంది. అందుకు మరో నిదర్శనమే గత 20242025వ సంవత్సరంలో, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం ఆయా అవినీతి దర్యాప్తు సంస్థలైన..సిబిఐ 807,ఏసీబీ 502,ఈడి775 మందిని పలు అవినీతి ఆరోపణల కేసుల్లో పట్టొకొని దర్యాప్తు చేపడుతుండగా, ఇటు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో గత 2025లో 199మందిని పట్టుకొని దర్యాప్తు చేయడం గమనార్హం కాగా ఇది 2023తో పోల్చుకుంటే 60శాతం పెరిగిందని కణంకాల మాట. కాగా ఇట్టి అవినీతి అత్యధికముగా రెవిన్యూ, నీటిపారుదల శాఖల్లోనే అవినీతి కేసులు కావడం గమనార్హం.. కాగా ఇట్టి అవినీతిపై ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కూడా అవినీతి మూకలకు జంకు బెంకు లేకపోవడం వెనుక ఆంతర్యం ప్రభుత్వాల ఉదాసీనత, భాద్యతను ప్రశ్నిస్తుందనేది వాస్తవం..

**దేశంలో నేటికీ విస్తుగొలుపేలా ఆకలి కేకలు...**

నేడు 77 ఏళ్ల స్వాతంత్ర దేశంలో పూర్వంతో పోలిస్తే దేశంలో నేటికీ ఆకలి కేకలు తగ్గినా కూడా అదే నాటి విస్తు గొలుపే ఆకలి కేకలు నేటికీ దేశంలో అనేక చోట్ల తాండవిస్తూ ఉండడం కొసమెరుపు. దీనికి గల ప్రధాన కారణం ఆర్థిక వెనుకబాటు, సరైన విద్య, వైద్య,మౌలిక సదుపాయాలు లేకపోవడం దేశ సంపద అందరకు సమానంగా అందేలా చూడడంలో ప్రభుత్వాలు ముందుకు పోవడంలో వెనుకబడడమే ప్రధాన కారణం. కాగా నేటి గణతంత్ర భారతదేశంలో మహనీయులు కలలుగన్న భారతీయ బిడ్డలంగా బాధ్యతతో ముందడుగు వేసి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చి అట్టికాలను సహకారం చేసి ప్రపంచ ఖ్యాతిగా భారత్ ను నేలపడంలో కృషి చేయాలని ప్రజల తరుపున మహనీయులకాంక్ష...



# ప్లాస్టిక్ నిషేధం కలేనా!

**ఆచరణకు నోచుకోని..అధికారుల తీరు..**

**పర్యావరణానికి కలిగించే ముంపు..అంతా ఇంతా కాదు..**

**ఆచరణకు నోచుకోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం.**

**ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..**

**అని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్ప డమే తప్ప..ఏ ఒక్కరు ఆ దిశగా అడుగులు వేసింది లేదు.**

**జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా..ఎవరి చేతులో చూసినా..ప్లాస్టిక్ సంచులే దర్శనమిస్తున్నా యి.**

**దుకాణానికి వచ్చిన ప్రతి కొనుగోలుదారుడుకి ప్లాస్టిక్ సంచులు ఇచ్చి పం పుతున్నారు.**

**దీంతో ప్లాస్టిక్ భూతం రోజు రోజుకు విస్తరించి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది.**

*ఏన్కూరు,జనవరి 25, ప్రభాతవార్త :*

ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం.దీంతో అనేక వస్తువులు తయారు చేయవచ్చును.ఈ అత్యంత అందంగాను..రంగు రంగులతో ఉండి అత్యంత చౌకగా ఉండటంతో..ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా బాగా ప్రచారంలోకి వచ్చింది.దీంతో తయారు కాబడిని వస్తూ వంటూ ఏదీ లేదు.స్వతహాగా ప్లాస్టిక్ విష పూరితం కాదు.ఆరోగ్యానికి అంతకన్నా హానికరం కాదు.. కానీ వాటి వ్యర్ధ పదార్థాల వలన పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు.

**ప్లాస్టిక్ అంటే ఏమిటి.?**

ప్లాస్టిక్ అంటే పొలిమర్లు..మోనోమార్లు అనే పునరుక్తమయ్యే యూనిట్లని కలి గి ఉన్న పెద్ద అణువులు.ప్లాస్టిక్ సంచుల విషయంలో పునరుక్తమయ్యే యూ నిట్లు ఎథిలిన్..పొలి ఎథిలిన్ అణువులు బహురూపం చెందినప్పుడు..అవి పొడమైన కర్బన అణువుల చెయిన్లను ఏర్పరుస్తాయి.ఇందులో ప్రతి కార్బన్ రెండు హైడ్రోజన్ పరమాణువులతో బంధం ఏర్పరచుకుంటుంది.

**ప్లాస్టిక్ సంచులు వేటితో తయారవుతాయి?**

ప్లాస్టిక్ సంచులు మూడు రకాల మౌలిక పొలిమర్లలో ఏదైనా ఒకదానితో త యారవుతాయి.పొలి ఎథిలిన్..1:ఎక్కువ సాంద్రత గల పొలిఎథిలిన్(హె.చ్. డి పి ఇ)..2.తక్కువ సాంద్రత గల పొలి ఎథిలిన్ (ఎల్ డి పి ఈ)..3.సరళంగా తక్కువ సాంద్రత గల పొలిఎథిలిన్(ఎల్ ఎల్ డిపిఇ) కిరాణా సంచులు..సామాన్యంగా హెచ్ డి పి ఈ తో.. డ్రై క్లీనర్ నుండి వచ్చే సంచులు ఎల్.డి.పి.ఇ అయి ఉంటాయి.ఈ మెటీరియల్ లో పెద్ద వ్యత్యాసం ఏమిటంటే..పొలిమర్ చెయన్ శాఖలుగా ఏర్పడే వ రివాణం.హెచ్.డి వి ఈ.. ఎల్.ఎల్.డి.పి.ఈ..శాఖ లు కానీ చెయిన్లతో సరళముగా చెయన్లు ఉంటాయి.ఎల్.డి.పి.ఈ.లో శాఖల తో చెయిన్ల ఏర్పడతాయి.

**తీసుకువెళ్లే ప్లాస్టిక్ సంచులు వలన కలిగే సమస్యలు.**

ప్లాస్టిక్ సంచులని సరిగా పార వేయకపోతే..డ్రైనేజీ సిస్టంలోకి వెళ్లి వాటిని మూసి వేయడం వల్ల అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలుగజేసి..నీటి ద్వారా వచ్చే వ్యాధులను కలుగచేస్తాయి.పునర్వినియోగం..రంగుల ప్లాస్టిక్ సంచులు..భూమిలోకి శ్రమించి మట్టిని..ఉప మట్టి నీటిని కలుషితం చేసే కొన్ని రసాయనాలను కలిగి ఉండవచ్చు..పునర్వినియోగం చేయడానికి ఉపయోగించే యూనిట్లు..పర్యావరణపరంగా ప్రతిష్టమైనవి కాకపోతే..పునర్వినియోగం సమయంలో ఉత్పత్తి అయ్యే విష పూరిత ఆవిరి వలన పర్యావరణ సమస్యలు కలుగుతాయి.మిగిలిపోయిన ఆహారం కలిగి ఉన్నా లేదా..ఇతర వ్యర్థ పదార్థాలతో కలిసిపోయి ఉన్న కొన్ని ప్లాస్టిక్ సంచులను జంతువులు తినడం వల్ల హానికరమైన ప్రభావాలు కలుగుతాయి.పాడవ్వని చొచ్చుకు పోనీయని స్వభావం కల..ప్లాస్టిక్ కారణంగా..మట్టిలో పారవేస్తే..భూగర్భ జల ఏక్విఫెర్లు నింపకుండా అడ్డుకోవచ్చు.అంతే కాకుండా..ప్లాస్టిక్ ఉత్పాదనల లక్షణాలని మెరుగుపరచడానికి..పాడయ్యే ప్రతి చర్యని నిరోధించడానికి సాధారణంగా ఎడిటివలను..ప్లాస్టి సైజర్లను..పిల్లర్లను..అగ్నిమాపకాలని..పిగ్మెంట్లని ఉ పయోగిస్తారు.ఇవి ఆరోగ్యం మీద ప్రభావాన్ని కలిగి ఉంటాయి. కదలని మురుగు..జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏ వీధిలో చూసిన చెత్త కుప్పలు దర్శన మిస్తుంటాయి.వీటిలో అధిక శాతం కనిపించేవి ప్లాస్టిక్ సంచులే.చిన్న దు కాణాల నుంచి.. కూరగాయల షాపుల్లో ఎక్కడ చూసినా ఇవే కనిపిస్తాయి. విచ్చలవిడిగా ఉపయోగించి అవసరం తీరాక రోడ్ల పైన పడవేస్తుండటంతో అవి మురికి కాలువలోకి చేరుతాయి.రోడ్లపై ప్లాస్టిక్ కవర్లు పడవేయడంతో పశువులు వాటిని తిని అనారోగ్యం పాలవుతున్నాయి.

**ప్లాస్టిక్ కవర్లు నిషేధం అమలు కావడం లేదు :**

ప్లాస్టిక్ కవర్లు నిషేధించడం జరిగిందంటూ..అధికారులు చెబుతున్నారే గాని.. అమలుకు మాత్రం నోచుకోవడం లేదు.ప్రజలు టన్నులకొద్ది ప్లాస్టిక్ సంచులు.. కాగితాలు వినియోగిస్తుండడంతో పాటు తినే ప్రతి ఆహారము వాటితోనే ప్యా క్ చేసి ఇస్తుండడంతో మనిషి ఆరోగ్యానికి పెను ప్రమాదం తప్పదని నిపుణు లు హెచ్చరిస్తున్నారు.దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలు అసలు ప్లాస్టిక్ వినియో గం దెబ్బకు ఆరోగ్యం బాగా ఉంటుందో..లేదోనని చర్చించుకుంటున్నారు.

**ప్లాస్టిక్ వల్ల ప్రకృతికి కలిగే ప్రత్యామ్నాయాలు.**

ప్లాస్టిక్ సంచలకు ప్రత్యామ్నాయంగా జనపనార లేదా క్లాత్ సంచులని విని యోగించడాన్ని జనరంజకం చేయాలి.ఆర్థిక పరమైన ఇన్వెంటివ్ లతో ప్రేరే పించాలి.అయినప్పటికీ పేపర్ సంచులు..తయారీలో చెట్లని కొట్టి వాటిని ఉ పయోగించడం జరుగుతుంది.కాబట్టి వాటి వినియోగాన్ని పరిమితం చేయా లి.ముఖ్యంగా బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులను మాత్రమే ఉపయోగిం చాలి.మరి బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ని అభివృద్ధి చేయడానికి పరిశోధన జ రుగుతుంది.

ప్లాస్టిక్ సంచులు..వినియోగిస్తే కఠిన చర్యలు.

ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు..అపరా ధ రుసుము విధించాలి. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మొ త్తం దుకాణాలలో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ సంచులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి.ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు సహ కరించాలి.



## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించాలి

### మండల తాసిల్దార్ రమేష్‌కారేపల్లి లో ఓటర్ దినోత్సవ ర్యాలీ

కారేపల్లి జనవరి 25 ప్రభాతవార్త

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కు




వినియోగించుకోవాలని మండల తాసిల్దార్ అనంతుల రమేష్ అన్నారు.జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా కారేపల్లి లో ఆదివారం అధికారులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు కస్తూర్బా విద్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతన ఓటర్లతో తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా ఓటు వేస్తామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతుల రమేష్ ఎస్సై బైరు గోపి, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, డీటీ కృష్ణయ్య, ఆర్ఐ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తనతోపాటు చదువుకున్న బాల్యమిత్రుడు మృతి చెందడంతో చలించిపోయిన స్నేహితులు.ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నిశ్చయించుకొని



దృఢ సంకల్పంతో విరాళాలు సేకరించి ఆర్థిక సాయన్ని అందించారు.తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి అమరవర్ధన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, 199798 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మిత్రుని కుటుంబానికి 35232 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి, ఆ కుటుంబానికి చేయూత నందించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, రాజి రెడ్డి, జీవన రెడ్డి,వెంకటేశం, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలుగనూర్ మాల సంఘం అధ్యక్షులు గా దొంత శ్రీనివాస్...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 8 వ డివిజన్ మాల కుల సంఘం అధ్యక్షులుగా దొంత శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయం నిర్వహించిన సమావేశంలో నూతన కంపెనీ ఎన్నుకున్నారు. ఇందులో ఉపాధ్యక్షులుగా గంజి సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా దాసం కమలాకర్, కోశాధికారిగా తాంబరాజయ్య, గౌరవ అధ్యక్షులుగా జక్కుల రవికుమార్, లీగల్ అడ్వైజర్ గా దాసం శ్రీధర్, అదనపు కార్యదర్శిగా కుంభాల లింగయ్య, కార్యవర్గ సభ్యులు కర్ర కిషన్, నక్క లక్ష్మణ్, జక్కుల రాజేంద్ర కుమార్, దాసం రమేష్, జక్కుల రాకేష్, కటకం అంజన్ కుమార్, దాసం లక్ష్మీ నరాజం, గుడివందల తిరుపతి, జక్కుల అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాల కులాల యునైటెడ్ ఫోరం (ఎంకేయూఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రవికుమార్, దాసం నాగేంద్రం,దాసం జంపయ్య, ముథామల్ల నాగభూషణం, దాసం సుధాకర్, దాసం ప్రేమ్ కుమార్, దొగ్గల నగరాజు,కటకం సంజీవ్, కునమల్ల కనకయ్య, దాసం శ్రీకాంత్, సొల్లు శ్రీనివాస్,దొగ్గల ఆంజనేయులు,గట్టేపల్లి దీపక్ కుమార్, బందేల సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో చిక్కుకున్న చిగురుమామిడి చెరువు ?

### 17 ఎకరాలు ఉండాల్సిన చెరువు విస్తీర్ణం తగ్గుతుందా ?

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలో ఊర చెరువు రోజు రోజుకి అన్యాక్రాంతానికి గురి అవుతుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 1003 సర్వే నంబర్ గల ఈ ఊర చెరువు 17 ఎకరాలు ఉండాలి. కానీ ఇట్టి 17 ఎకరాల చెరువు విస్తీర్ణం నేడు కనీసం ఏడు ఎకరాలు కూడా కనిపించకపోవడం ఎన్నో అనుమానాలకు దారి తీస్తుంది. దాదాపు పది ఎకరాల పైచిలుకు వరకు కబ్జాకు గురి అయిందని ఆరోపణలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇట్టి ఊర చెరువు వైశాల్యం కొలత ప్రకారంగా హద్దులు నిర్ణయించాల్సిన, నిరంతరం తనిఖీ చేయవలసిన అధికారులు, ప్రజాప్రతినిధులు మౌనంగా ఉండడం వెనుక రకరకాల అనుమానాలకు తావిస్తుంది. ఇట్టి విషయంపై స్థానిక ప్రజలను రైతులను ప్రభాతవార్త వివరణ కోరగా 17 ఎకరాలు ఉండాల్సిన చెరువు విస్తీర్ణం నేడు కనిపించడం లేదని అంటున్నారు. చెరువును రక్షి ంచవలసిన ప్రజా ప్రతినిధులే ఇతరులకు అప్పగించినట్లుగా గుసగుసలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు కలిసికట్టుగా చిగురుమామిడి ఊర చెరువు వైశాల్యాన్ని భూమిని రక్షి ంచ వలసిందిగా స్థానికులు కోరుతున్నారు. ఇలా ఎవరు పట్టించుకోకుండా వదిలేస్తే 17 ఎకరాలు కాస్త భవిష్యత్తు లో ఐదు ఎకరాల వరకు తగ్గుముఖం పట్టే అవకాశాలు నిండుగా ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చిగురుమామిడి గ్రామ సర్పంచ్ నూతన పాలకవర్గం ఇట్టి చెరువు అన్యాక్రాంతం నుండి విముక్తి చేయాలని, రెవెన్యూ అధికారుల సహకారంతో తగిన విచారణ వెంటనే చేపట్టి చిగురుమామిడి గ్రామ ఊర చెరువును కాపాడాల్సిందిగా ప్రభాతవార్త ద్వారా చిగురుమామిడి ప్రజలు కోరుతున్నారు.

## కోర్కల్, పోతిరెడ్డిపల్లి లో సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని కోర్కల్, పోతిరెడ్డి పల్లి గ్రామాల్లో ఈనెల 28 నుండి జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ను ఆదివారం ఆ గ్రామాల సర్పంచులు పూదరి రమ్యకృష్ణ అనిల్ గౌడ్, గజ్జెల మొగిలయ్య, లక్ష్మి నర్సింహ, ఆలయ కమిటీ చైర్మన్, స్వర్గీయ కర్ర గోపాల్ రెడ్డి తనయుడు కర్ర హరిన్ రెడ్డి, పరిపాటి లక్ష్మారెడ్డి లతో జాతర కమిటీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రక్కనే వాగులో స్నానాలకు నీటి సదుపాయం, మరుగు దొడ్లు, వైద్య సేవలు, విద్యుత్ సదుపాయం, కరీంనగర్, జమ్మికుంట నుండి బసు సౌకర్యం, అదే విధంగా జమ్మికుంట నుండి రైలు సౌకర్యమున్నందున భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కలు చెల్లించుకోగలరని విజ్ఞప్తి చేశారు.



## కెప్టెన్ బంజర సర్పంచ్ ఆధ్వర్యంలోమద్రిగూడెం స్టేజి వద్ద సీసీ కెమెరాలు

### ఏర్పాటు రోడ్డు ప్రమాదాలు, నేర నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు దోహదం కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్

కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ ఆధ్వర్యంలోపంచాయతీ పరిధిలోని మద్రిగూడెం స్టేజ వద్ద ఆదివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు,నేర నియంత్రణకై ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలోని మద్రిగూడెం స్టేజ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించావాలని ఎస్సై పి.శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది విజ్ఞప్తి చేయగా సర్పంచ్ అచ్చమ్మ, మాజీ సర్పం చ్ అరెం రవి స్పందించి సుమారు రూ. 20 వేలతో సీసీ కెమెరాలు కొనుగోలు చేసి రహదారికి ఇరువైపులా అమర్చారు.ఇక్క డ ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదా ల నివారణకు,అదే విధంగా నేరాల ని యంత్రణకు ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్సై శ్రీకాంత్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.పోలీస్ శాఖ విజ్ఞప్తికి స్పందించి సీసీ కెమెరాలు ఏర్పా టుకు సహకరించిన సర్పంచ్ అరెం అచ్చ మ్మ రవికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు,దాతలు సహకరించాలని ఎస్సై కోరారు.అదేవిధంగా ప్రయాణికులు, గ్రామ స్తులు,మండల వాసులు,పంచాయతీ ప్రజలు కూడా సర్పంచ్ అచ్చమ్మ దంప తుల ప్రత్యేక చొరవ,కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయ ణ,గ్రామ వార్డు మెంబర్ దేవేండ్ల నాగేశ్వర రావు,స్థానికులు పాల్గొన్నారు.



## కిమ్స్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

### రక్తదానం చేసిన 50 మంది విద్యార్థులు

కరీంనగర్ హెల్త్,ప్రభాత వార్త:

దానం చేసిన రక్తం ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఉపయోగపడుతుందని కిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్



పెర్యాల రవీందర్ రావు అన్నారు. రవీందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కిమ్స్ డిగ్రీ, పీజీ, హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. ఈ శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 50 మంది విద్యార్థులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ పెర్యాల సాకేత్ రామారావు, ప్రిన్సిపల్స్ అర్జున్ రావు, గౌతమ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొంతుపల్లి కి ఎరువుల విక్రయ కేంద్రం మంజూరు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని వీణవంక సింగిల్ విండో పరిధిలోని బొంతుపల్లి గ్రామానికి సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల విక్రయ కేంద్రం మంజూరైనట్లు ఆ గ్రామ సర్పంచ్ బావు సంపత్, ఉప సర్పంచ్ చదువు నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో మా గ్రామానికి విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరైందని, గత ఖరీఫ్ సీజన్ లో యూరియా కొరత ఏర్పడినప్పుడు వల్లూరు, రెడ్డిపల్లి, నర్సింగాపూర్ గ్రామాలకు వెళితే వరుసలో ఉన్నప్పటికీ యూరియా దొరకక మా గ్రామ రైతులకు దొరక వెనుతిరిగి వెళ్ళే వాళ్లమని, ఈ సమస్యను అధిగమించడానికి సంఘం ద్వారా విక్రయ మంజూరు చేయాలని పంపించగా మంజూరి కావడం జరిగిందన్నారు. దీనికి సహకరించిన హుజురాబాద్ ఏడిఏ సునీత, వ్యవసాయ అధికారి గణేష్, సిఈవో ప్రకాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో దీనికి అనుబంధంగా గోడౌన్ మంజూరి చేయించుకుంటామని వివరించారు

## మంత్రి శ్రీధర్ బాబు ను సమ్మక్క జాతర కు ఆహ్వానించిన యుప్ టీవీ అధినేత....

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రములో మినీ మేడారం తలపించే విధంగా పాడి రామకృష్ణ రెడ్డి, పాడి ఉదయ్ నందన్ రెడ్డి ల ఆధ్వర్యములో జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర 50 సంవత్సరాలు పూర్తిచేసుకొన్నందున రావాలని ఆదివారం హైదరాబాద్ మహానగరంలో రాష్ట్ర ఐటి శాఖ, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేశారు.

# తెలంగాణ అభివృద్ధికి మార్పు అవసరం...

- తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకుంది...
- కెసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ ప్రభుత్వం నడుస్తోంది...
- కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల బరిలో బిజెపి పోటీ చేస్తుంది..
- సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**కొత్తగూడెం, జనవరి 25 ప్రభాతవార్త:**

ఇన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్ కుటుంబ పాలన చేసి కెసిఆర్ ఫ్యామిలీ అంతా దోచుకుంటే... మార్పు కావాలి మరింత అభివృద్ధి చేస్తా అంటూ ఎన్నికల సమయంలో ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కెసిఆర్ అడుగుజాడల్లోనే నడుస్తోందని, ఇకనైనా ప్రజలు మేల్కొని తెలంగాణ అభివృద్ధికి మార్పు అవసరమని గుర్తించి బిజెపిని గెలిపించుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు కొత్తగూడెం క్లబ్లో ఆదివారం బీజేపీ నాయకులతో ఏర్పాటు చేసిన మునిసిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభలో, ఆ తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం బిజెపి సిద్ధంగా ఉందని, ప్రజలు ఆదరించాలని కోరారు. ఎన్నో పోరాటాలు కొట్లాటలతో



సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వం ఆగం చేసిందని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయిందని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు అందిన కాడికి దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు కేసీఆర్ కుటుంబం దోచుకున్న సొమ్మును పంచుకోవడంలో కొట్లాటలు చేసుకుంటున్నారని, కేసీఆర్ ఏ విధంగా పాలన చేశారో కాంగ్రెస్ పార్టీ కూడా పాలనా చేస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఒక హామీని కూడా అమలు చేయలేక పోయిందని గ్యారెంటీ ల పేరుతో ప్రజలను నిలువునా మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఇకనైనా ప్రజలు మేలుకోవాలని రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీకి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ

**పాల్వంచ టౌన్, జనవరి 25(ప్రభాతవార్త):**

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (సింహం గుర్తు) తరపున పోటీ చేసి,సమసమాజ నిర్మాణం కోసం మీ వంతు బాధ్యతగా పని చేయాలనుకుంటున్నారా?మీ స్థానిక డివిజన్ నుండి కార్పొరేటర్గా సింహం గుర్తుపై పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము. కొత్తగూడెం కార్పొరేషన్ లోని మొత్తం 60 డివిజన్ల్లో మా పార్టీ పోటీ చేస్తుంది.సింహం గుర్తుపై పోటీ చేయాలనుకుంటున్నారా? సంప్రదించేందుకు సెల్ నెంబర్:8985849339 (బుడగం నాగేశ్వరరావు) కాల్ చేసి,మీ బయోడేటాను (వివరాలను) వాట్స్ఆప్ ద్వారా పంపించండి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.

# కాంగ్రెస్ పార్టీలోకి ఎస్జెకె అహ్మద్ దంపతుల ప్రవేశం

**పాల్వంచ టౌన్, జనవరి 25(ప్రభాతవార్త):**

పాల్వంచ పట్టణ పరిధిలోని 7వ డివిజన్ వనమా కాలనీకి చెందిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ మరియు ఆయన భార్య నూర్జహాన్ పర్వీన్,వారితోపాటు వనమా కాలనీ నివాసులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా ధరించిపై ఆహ్వానించారు.

## - ప్రజాసేవలో 32 సంవత్సరాలు:

1993లో నేతాజీ యువజన సంఘాన్ని స్థాపించిన ఎస్.జె.కె. అహ్మద్,గత 32 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు.7వ డివిజన్ వనమా కాలనీ ఏర్పాటు,అభివృద్ధికి ఆయన కీలక పాత్ర పోషించారు.ఈ కారణంగా ఆయన ఖిఅందరి వాడుఖిగా ప్రసిద్ధి చెందారు.అహ్మద్ సేవలను భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్,మాజీ మంత్రులు మల్లారెడ్డి,శ్రీ గణేష్ నారాయణ్, రాష్ట్రీయ



లోక్ జన శక్తి పార్టీ కిసాన్ మోర్చ జాతీయ అధ్యక్షుడు సుభాష్ బిహార్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి. ప్రసాద్ మొదలైన ప్రముఖులు వివిధ సందర్భాలలో ప్రశంసించారు.

## - నూర్జహాన్ పర్వీన్ యొక్క సేవా కార్యక్రమాలు:

నేతాజీ యువజన సంఘం ద్వారా జరిగే సేవా కార్యక్రమాల్లో నూర్జహాన్ పర్వీన్ కూడా కీలక పాత్ర పోషిస్తూ మంచి పేరు సంపాదించారు.7వ డివిసను ప్రజలకు బాగా పరిచితురాలైన ఆమెకు స్థానికులు సంఘీభావం తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆళ్ళ మురళి,ఇతర నేతలు పాల్గొన్నారు.

# బంగారు నంది పురస్కారం అందుకున్న సురేష్ బాబు

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణానికి చెందిన



భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు సురేష్ బాబు తోటమల్ల బంగారు నంది పురస్కారం అందుకున్నారు .ఆదివారం హైదరాబాద్ లోని సత్య సాయి నిగమాగమం ఆడిటోరియం లో రుద్రా స్టుడియో నిర్వహించిన కార్యక్రమం లో సురేష్ బాబు ఈ పురస్కారం మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాలాచారి, పులువురు సినీ ప్రముఖులు ,ఐఏఎస్ ,ఐపిఎస్ అధికారుల సమక్షం లో అందుకున్నారు .విద్యారంగం తో పాటు సాహిత్య ,కళారంగం లలో చేస్తున్న విశేష సేవలకు గాను ఈ పురస్కారం లభించింది.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లడుతూ.. నంది అవార్డు రావడం చాలా సంతృప్తిని ఇవ్వడం తో పాటు భాధ్యతను మరింత పెంచిందని తెలిపారు .ఈ అవార్డ్ ను తన తండ్రి వెంకటి మాస్టర్ (లేట్ ) కు అంకిత చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# "ఎరైవ్ ఎలైవ్" కార్యక్రమంలో సురక్షిత డ్రైవింగ్పై నాటికా ప్రదర్శన

**పాల్వంచ టౌన్,జనవరి 25(ప్రభాతవార్త):**

జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజు ఉత్తర్వుల మేరకు, "ఎరైవ్ ఎలైవ్" కార్యక్రమంలో భాగంగా రాత్రి 7:00 నుండి 9:00 గంటల వరకు పాల్వంచ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడులో పోలీస్ కళాబృందం చేత సురక్షిత డ్రైవింగ్ తీసుకోవలసిన రక్షణ చర్యలను నాటిక రూపంలో ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలో సురక్షిత డ్రైవింగ్, సైబర్ క్రైమ్ నుండి రక్షణ గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండే విధానాలు నాటిక ద్వారా స్పష్టంగా వివరించబడ్డాయి.ఈ కార్యక్రమానికి పాల్వంచ పట్టణ ఎస్ఐ కే.కళ్యాణి,సిబ్బంది ఇంచార్జ్ క్రిస్టఫర్,సిబ్బంది రామస్వామి,రాజు,బాలు విజయ్ గారలు హాజరై



కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు,జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్,అరేం మహేష్,కోరేం రమేష్,సోయం జంపన్న,మహిళలు,పెద్దలు మరియు యువజన సభ్యులు ప్రముఖంగా పాల్గొన్నారు.

# కల్లూరు లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**కల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ లో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఇది పౌరులలో ఓటు హక్కు అవగాహన కల్పించడానికి ముఖ్యమైన రోజని,భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25న స్థాపించబడిందని 2011లో మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారుని తెలిపారు. ఓటర్ల స్వయం గుర్తింపు మరియు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా చేయడానికి ఈ రోజును ఎంచుకున్నారన్నారు. ప్రాముఖ్యతప్రజాస్వామ్యంలో ఓటు అతి పెద్ద పండుగ అన్నారు. అర్హులైన అందరూ ఓటు వేయాలని ప్రోత్సహించడం, ముఖ్యంగా యువతను ఎన్నికల్లో పాల్గొనేలా చేయడం ఇందుకు ప్రధాన లక్ష్యం అన్నారు. ఓటరు జాబితాలు మెరుగుపరచడం, కొత్త ఓటర్లకు ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరుగుతాయి అన్నారు. ఈ రోజున ర్యాలీలు, శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు అన్నారు.. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఓటు హక్కు గురించి తెలియజేసారు. ఈ సందర్భంగా ముగ్గుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తాసిల్దార్ పులి సాంబశివుడు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గోదావరి నదిహారతి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం గోదావరి మాత నదిహారతి అర్చక స్వాముల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో ప్రతి ఆదివారం గోదావరి నదికి భక్తుల సహాయ సహకారాలతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం అర్చక స్వాములు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్



అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే ప్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. ఆనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, వేణుగోపాల్ మరియు పార్వతీ దంపతుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం నైవేద్యం భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, డి ఈ రవీందర్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కామహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.